Department of Archaeology and Public Relations, Hyd. A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | లు | 3 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 274 ** హైద్రాబాద్, బుధవారం, 20-10-1965 ** 4 పేజీలు: 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
అదివారపు సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

బెటాయ్ ప్రాంతములో పాక్‌దాడి
తిప్పికొట్టివేత

కలకత్తా, అక్టో 19:- జాడియా జిల్లాలోని బెటాయ్ ప్రాంతంపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళపువారు ఇరవై నాలుగు గంటల క్రితం జరిపిన కాల్పులను భారత సరిహద్దు పోలీసు తిప్పికొట్టారు. ఈ ఘర్షణలో తూర్పుపాకిస్తాన్ రైఫిల్స్ దళపు సైనికులు ఇద్దరు చనిపోయారు. మనవైపు ఎట్టి నష్టం కలుగలేదు. నవచందపూర్, ఖాతుపారా ప్రాంతములందు పరిస్థితి ప్రశాంతముగా ఉన్నది. భారత ప్రాంతమగు ఖాతుపారాను భారతసరిహద్దు పోలీసు పునరాక్రమించుకున్నది.

రక్షణ ఆహార రంగాలలో స్వయం ఆధారితం కావాలి

ప్రధాని శాస్త్రి జాతీయ సమైక్యతాదినసందేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 19

మనం ఇంకా అత్యవసర పరిస్థితిలోనే ఉన్నామని బహుశః ఇదేపరిస్థితి మరికొంతకాలం కొనసాగవచ్చని ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి నేడు దేశ ప్రజలకు గుర్తుచేశారు.

జాతీయ సమైక్యతా దినాన్ని పురస్కరించుకొని చేసిన రేడియో ప్రసంగంలో ప్రధాని అన్నిరంగాలలో ముఖ్యంగా రక్షణ ఆహారవిషయాలలో స్వయం ఆధారితం కావాలన్న ఆకాంక్షకు నిర్మాణాత్మకమైన రూపు ఇవ్వాలని కోరారు.

పూర్తిప్రపంచానికి మనజాతి సమైక్యతనుచాటాము అన్ని రంగాలలో శీఘ్రగతిన పురోగమించాలన్నారు.

రక్షణ పరిశ్రమను శీఘ్రగతిన అభివృద్ధిపరచాలి ఆహార రంగంలో స్వయం సమృద్ధతను సాధించాలని ప్రధాని కోరారు. ఆహారవిషయంలో మనకు తోడ్పడుతున్న వారికి మనం కృతజ్ఞులమే సుదూరభవిష్యత్తులో కాక ఇప్పుడే ఈక్షణంనుండే మనకాళ్ళపై మనం నిలబడేస్థితికి రావాలని ఆహార ధాన్యాల ఇతరదేశాలనుండి దిగుమతి చేసుకునే దుస్థితినుండి శాశ్వతంగా బైటపడాలన్నారు. జాతీయ రక్షణ ఋణమనే కొత్త ఋణాన్ని ప్రభుత్వం ప్రారంభించి నిర్ణయించినదని ప్రధాని నేడు వెల్లడిచేశారు. యీ ఋణాలు రెండు వరుసలలో ఉంటాయి. ఏడు సంవత్సరాల రక్షణ ఋణానికి వాల్గు ముప్పావుశాతం వడ్డీ మూడు సంవత్సరాల ఋణానికి నాల్గుబావు శాతం వడ్డీ ఇవ్వబడుతుందని వివరించారు.

ప్రభుత్వం జాతీయ రక్షణ బంగారు బాండ్లమగూడా విడుదల చేస్తున్నదని దీనికై బంగారమురూపంలోనే చందా తీసుకొనబడి అదేమోతాదు బంగారం నిర్ణీత కాలం తర్వాత ఇవ్వబడుతుంది. విదేశీద్రవ్యవనరుల పరిస్థితి క్లిష్టముగా ఉన్నదని నలుబది సంవత్సరాల క్రింద గాంధీజీ చెప్పిన స్వదేశీ ఉద్యమము మే ప్రధానముగా మనకు శరణ్యమని ఆనాటి ఉత్సాహంతోనే ఇప్పుడు గూడా అట్టి ఉద్యమాన్ని కొనసాగించాలని ప్రధానికోరారు.

స్వయం ఆధారిత పురోగమనం వైపు మనం అకుంఠితదీక్షతో దేశాన్ని ముందుకు నెట్టాలని ప్రధాని తెలిపారు.

విదేశాలనుండి ద్రవ్యాన్ని సాధారణ కాల్వాంకుల ద్వారా పొందే భారత జాతీయులకు వారు విదేశాలనుండి పొందే ద్రవ్యంలో 60 శాతం మేరకు దిగుమతి లైసెన్సులు ఇవ్వబడుతాయి.



ఆహార ధాన్యాలు క్రిమికీటకాలపాలై ధ్వంసం కాకుండా శీఘ్రపరచే పద్ధతుల గూర్చి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ అధికారులు ఈ నెల 18,19 తేదీలలో హైదరాబాదు సికింద్రాబాద్ నగరాలలోని వర్తకుల గోదాము వద్ద ప్రదర్శనలు ఇచ్చారు. (1) ఉస్మాన్‌గంజ్‌లోని ఒక గోదాములో ధాన్యం బస్తాలలో పురుగు ఎక్కకుండా మందు చల్లబడుతున్నది. (2) ధాన్యపు బస్తాలపై క్రిమి సంహారకాలు చల్లుతున్న దృశ్యం

తూర్పు పాకిస్తాన్ ద్వారా అస్సాం తేయాకు రవాణా

బిటిష్ మంత్రి సూచనవల్ల పరిశీలించదలచినట్లు

పాకిస్తాన్ ఆర్థికమంత్రి ప్రకటన

కరాచీ, అక్టో 19

అస్సాం తేయాకును తూర్పు పాకిస్తాను ద్వారా రవాణా చేసే విషయాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తుందని పాకిస్తాన్ ఆర్థిక మంత్రి వెల్లడించారు.

కామన్వెల్తు సంబంధాల మంత్రి అర్థర్ బాటమ్‌లీ లోగడ ఈ విషయాన్ని తమతో ప్రస్తావించినట్లు కూడా పాకిస్తాన్ ఆర్థిక మంత్రి చెప్పారు.

గత 28 రోజులు విదేశాలలో పర్యటించి, స్వదేశం చేరుకోగానే జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో పిరీ విషయాన్ని చెప్పినట్లు ఒక పాకిస్తాన్ వార్తా సంస్థ ప్రకటించింది.

భారత-పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ప్రజ్వలించటంతో గత సెప్టెంబరుమండి అస్సాం తేయాకు తూర్పు బెంగాలు ద్వారా రవాణా కావటం ఆగిపోయింది.

లెఫ్టినెంట్ కర్నల్ ఖన్నా వీరోచిత మరణం

న్యూఢిల్లీ, అక్టోబరు 19

లెఫ్టినెంట్ కర్నల్ యస్. యస్. ఖన్నా వీరోచితంగా పోరాడి చివరిశ్వాసలో వున్నప్పుడు తన చివరిమాటలుగా పోరాడుతున్న సైనికులకు తన 'శభాష్' తెలియజేసి, ఫతేహ్ (విజయం) మనదేనని చెప్పవలసిందని అంటూ ప్రాణాలు వదిలారు. 1వ సెక్టారు 8వ గూర్ఖా విభాగంలోని శాల్పులవిరమణను దాటి రాజౌరికి టును స్వాధీనం చేసుకోడానికి తమ సైనికులకు సాహసవంతంగా నాయకత్వం వహించి అనువులు త్యజించారు.

వారి సాహసానికి గుర్తింపుగా భారతప్రభుత్వం కీర్తిచక్రలయిన ఖన్నాకు మహావీరచక్ర బహూకరించి గౌరవించింది.

శ్రీ. క. ఖన్నా తీవ్రంగా గాయపడినా తెక్కచేయక జవాన్‌లను ముందుకు నడిపించారు. చివరికి విజయము తమదేనని తెలుసుకొని సంతోషంగా ప్రాణాలు వదిలారు.

తూర్పు పాకిస్తాన్ పాలక వర్గానికి ఇండియా హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టో 19

భారతదేశాన్ని నలలచేయాలన్న దినాన్ని అక్టోబరు 22వ తూర్పు పాకిస్తాన్ ముస్లింలీగ్ జరుప సమకట్టినందున ఆరోజు జరిగే ప్రదర్శనల దృష్ట్యా లోని భారత దౌత్య కార్యాలయానికి ఎట్టి నష్టాన్ని కలుగకుండా చూడాలని తూర్పు పాకిస్తాన్‌లోని భారత జాతీయులకు పూర్తిరక్షణ ఇవ్వాలని భారత ప్రభుత్వం తూర్పుపాకిస్తాన్‌ను కోరింది.

మొన్న పాకిస్తాన్ హైకమిషన్‌కు భారత విదేశ వ్యవహారాల మంత్రాంగము అందజేసిన లేఖలో ఇట్టి ప్రదర్శనలు అల్పసంఖ్యాకవర్గాల పట్ల హింసాచర్యలను ఆరాజకాన్ని లేపుతాయని వారి ఆస్తి ప్రాణాలకు నష్టాన్ని కలిగిస్తాయని ఇంతకు పూర్వపు అనుభవాలు స్పష్టం చేస్తున్నాయని ఈ తడవగూడా అవిధంగానే జరిగిందువల్ల ఉత్పన్నమయ్యే తీవ్ర పరిణామాలను తూర్పు పాకిస్తాన్ పాలక వర్గం జాగ్రత్తవహించవలసి ఉంటుందని ఈ లేఖలో హెచ్చరిక చేయబడింది.

చైనా ఆరోపణలకు ఇండోనీషియా నిరాకరణ

జకార్తా, అక్టో, 19

గత శనివారం నాడు జకార్తాలోని చైనా రాయబార కార్యాలయంపై సైనికులు దాడిచేసి సోదాలు చేశారంటూ చైనా చేసిన ఆక్షేపణపట్ల లోని ఆరోపణను ఇండోనీషియా ప్రతినిధి నేడు ఖండించారు.

ఇరువురు సైనికాధికారులు విడివిడిగా ఇండోనీషియా అధ్యక్షుడితో ఇటయ్యాలు కానిస్తూ ఆరోపణలు అబద్ధమని చెప్పినట్లు విదేశాంగశాఖ ప్రకటించింది.

ఆఫ్రికా శ్రీ ఎ.కె. సేన్ పయనం

సరిహద్దు వివాదములో భారత విధానాలను ఆఫ్రికా నేతలకు వివరిస్తారని భావన

న్యూఢిల్లీ, అక్టో 19

ఆ ప్రాంతాలలో సమావేశమవుతున్న ఆఫ్రికారాజ్యాల నాయకులకు భారత, పాకిస్తాన్ సంఘర్షణలో భారతదేశపు వైఖరిని వివరించుటకు న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె సేన్ వెళ్ళారని తెలుస్తున్నది.

ఈసమావేశం అక్టోబరు 21వ తేదీన ఆప్రాంతాలలో ప్రారంభం కానున్నది. దీనికి 35 ఆఫ్రికాదేశాల అధిపతులు హాజరవుతారు.

ఇప్పటికే, పార్లమెంటరీ ప్రతినిధి వర్గం ఒకటి ఆఫ్రికా దేశాలలో పర్యటిస్తూ, భారత ప్రభుత్వ వైఖరిని వివరిస్తున్నది.

సమావేశంలో భారత-పాకిస్తాన్ వివాదాన్ని చర్చించేట్లు చూచుటకు పాకిస్తాన్ సమాచార శాఖామంత్రి ఆఫ్రికా చేరుకున్నారు.

శ్రీ సేన్ కొద్దికాలం ఆఫ్రికాలో గడిపి తర్వాత కొన్ని ఆఫ్రికా దేశాలలో పర్యటిస్తారు.

బాలుని కొట్టినందుకు హెడ్మాస్టరుకు జరిమానా

తెనాలి, అక్టో 19

ఎనిమిది సంవత్సరాల బాలుని కొట్టినందుకుగాను ఒక మున్సిపల్ పాఠశాల హెడ్మాస్టరును స్పెషల్ మూడో తరగతి మేజిస్ట్రేట్ నిన్న విచారించి సెక్షన్ 828 క్రింద రు 10 జరిమానా విధించారు.

కృష్ణా-గోదావరి డెల్టాలలో యేటా రూ. 11.35 కోట్ల ధాన్యంనష్టం

రిజర్వాయరు నిర్మాణం అవసరమని చీఫ్ ఇంజనీర్ వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 19

కృష్ణా – గోదావరి డెల్టాలలో మురికికాల్వల ఇరుకువల్ల, వరదల వల్ల ప్రతిసంవత్సరం 11 35 కోట్ల రూపాయల విలువచేసే ఆహారధాన్యాలు నష్టమై పోతున్నాయని నీటి పారుదల చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. టి. మల్లారెడ్డి వెల్లడించారు.

ప్రతి సంవత్సరం కృష్ణాడెల్టాలో 2 47 లక్షల ఎకరాలభూమి, గోదావరి డెల్టాలో 1.86 లక్షల ఎకరాల భూమి వరదల ముంపుకు గురి అవుతున్నది. యేటా మూడులక్షలటన్నుల పరికూడాచేతికి అందకుండాపోతున్నది.

ఈ డెల్టాలలో, దేశేశి సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంవల్ల ఆహార ధాన్యాలు పాడవుతున్నాయని, రైతులను ఉపయోగించి అవసరమైన రీతిగా మురికి కాల్వలను ఏర్పాటు చేయడం చాలా అవసరమని శ్రీ రెడ్డి వివరించారు.

ఈ మురికి కాల్వల పనికోసం 5 కోట్ల రూపాలు వ్యయం అవుతుందని అంచనా వేశారు కాని ప్యాకేజీ కార్యక్రమాలక్రింద ఇంతవరకు పట్టిన గోదావరి జిల్లాలో, గోదావరి పట్టిన డెల్టాలో మురికి కాల్వలపై 88 లక్షల రూపాలు మాత్రమే ఖర్చుపెట్టారు.

ప్రతి సంవత్సరం మురికికాల్వల మరమ్మతులు చురుకుగా త్వరగాసాగే అవకాశంవున్నా డెల్టాలలో రెండో పంట కారణంగా, వానాకాలం తరువాతకూడా కాల్వలనుండి నీరు ఎక్కువగా ప్రవహిస్తూవుండడంవల్ల అవి పేళకు కావడంలేదు.

విజయవాడలో ఇటీవల జరిగిన వ్యవసాయగోష్ఠిలోకూడా మురికి కాల్వల సమస్య, కొల్లేరు చెరువు మొదలైనవి చర్చకు వచ్చాయి. కొల్లేరు నీటిముంపువల్ల గత మూడేళ్ళల్లో వరుసగా 126 లక్షలు, 127 లక్షలు, 150 లక్షల రూపాల నష్టంసంభవించింది. ఈనష్టంతోపాటు ప్రాణహానీ, పశువులనష్టం, రోడ్లు, రైలేమార్గాలూ కొలిపోయి స్థానికులు ఇబ్బందులు పడవలసి వస్తుంది.

ఈ సమస్యనుపరిష్కరించాలంటే ఒక ముఖ్యమైన రిజార్వాయర్ నిర్మాణం కావడం అవసరమని శ్రీ మల్లారెడ్డి సూచించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణము జరిగితే యేటా 4 88లక్షల ఎకరాలభూమిలో 6 కోట్ల రూపాయల పంట పండగలదని వారుచెప్పారు.

ఈ వివరాలుతెలిపారు భారత ప్రభుత్వానికి మిశ్రాకమిటీ వివిధప్రతిపాదనలు పరిశీలించిన తమ నివేదికను సమర్పించనున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని పథకాలకు అధికంగా డబ్బు కేటాయింపు జరగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని ఆనివేదిక ద్వారా అభ్యర్థిస్తున్నది.

గోల్డుబర్గుతో స్వర్ణ సింగ్ చర్చలు

న్యూయార్క్, అక్టోబరు 19

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నిన్న అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డుబర్గుతో విందారగించి ఆ సందర్భంగా ఇండో-పాక్ వివాదాన్ని గురించి సమాలోచనలు జరిపారు. భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి, డిప్యూటీ ప్రతినిధి శ్రీ బి. సి. మిశ్రా కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు.

అంబాలా- అమృతసర్‌లలో కలిగిన నష్టం

న్యూఢిల్లీ అక్టో 19

పాకిస్తాన్ విమానాలు బాంబులువేయడమువల్ల ఒక్క అంబాలా అమృతసర్‌లలోనే పౌరఆస్తికి రు 526500 మేరకు నష్టం కల్గిందని పంజాబ్ హోంమంత్రి దర్బారాసింగ్ రాష్ట్రశాసనసభలో తెలిపారు-పాకిస్తాన్ బాంబింగ్ వల్ల నష్టపడిన వారికి తక్షణ సహాయం ఇవ్వబడుతున్నది-

తూర్పు పాకిస్తాన్‌లో మమ్మరంగా ప్రజాపీడన

ప్లబిసైట్ జరుగవలసినది తూర్పుపాకిస్తాన్‌లో నని కాశ్మీర్‌లోకాదని విప్లవసమితి

న్యూఢిల్లీ, అక్టో 19

తూర్పుపాకిస్తాన్‌లో పర్యవరదబడిన విప్లవ సమితిలోని అన్ని మతాలు వర్గాల ప్రజలున్నారని ఆయూబ్ పరిపాలనను ఈ రాష్ట్రంలో అంతమొందించడమే విప్లవసమితి ధ్యేయమని తెలుస్తున్నది.

తూర్పుపాకిస్తాన్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఉండాలని కాశ్మీర్‌లో కాక తూర్పు పాకిస్తాన్‌లో ప్లబిసైట్ అవసరమని ఈ విప్లవ సమితి కోరుతున్నది ఈ సమితి ఉద్యమాన్ని అణచడానికిపాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకున్నది తూర్పు పాకిస్తాన్‌లోని కీలక ప్రదేశాలలో సైన్యం ఉంచబడింది రాజధాని, మాదరిపూర్ గోపాల్‌గంజ్‌లలో మూక ఉన్మాది అరెస్టులు జరిగాయి-ఖుల్నాలోగూడా ప్రజలు ఆందోళన తున్నారు జాతీపాల్‌లో పోలీసులు ప్రజాందోళనను అణచడంలో విఫలమైనారు-

పాకిస్తాన్ స్వాధీనం చేసుకున్న భారత్ సరుకు

తెప్పించడానికి ప్రయత్నం

బొంబాయి అక్టోబరు 19

స్టీల్ తెడర్ అను నౌకనుండి భారతదేశానికి తెప్పిస్తున్న 88 వరదల టన్నుల సరుకును పాకిస్తాన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంపై ఈ నౌకా మాస్టరు ఘరియ యజమానులు యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వానికి నివేదించి ఈసరుకు విడుదల చేయించడానికి గట్టిప్రయత్నం చేస్తున్నారని ఇస్తమైన్ లైన్ యు. ఎస్. ఎ. కు బొంబాయిలో ఏజెంట్లగు మాకిన్‌మెకలీ అండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ తెడబ్లు. ఆన్సన్ తెలిపారు

ఇండోనీషియాలో అల్లకల్లోల స్థితి

జకార్తా, అక్టోబరు 19

మూడు వారాల క్రితం "సుకర్నోకు వ్యతిరేకంగా" సాగిన కమ్యూనిస్టు విప్లవాన్ని అణచివేస్తున్న 1884మందిని జకార్తాలో ఇంతవరకూ అరెస్టుచేసినట్లు సైనిక ప్రతినిధి నేడు ప్రకటించాడు. ఆ విప్లవానికి అనుకూలముగా ఉన్న అధికారులు వ్యక్తుల్ని బర్తరఫ్ చేయాల్సిందిగా అన్ని కార్యాలయాలకు, సంస్థలకు జకార్తా గారిజన్ అధికారులు ఆదేశాలిచ్చారు.

ఇండోనీషియా అంతటా కమ్యూనిస్టు వ్యతిరేకోద్యమం ముమ్మరిస్తున్నది. సైనికాధికారి ఆక్షేపణల్ని, ఆరోపణల్ని ఇండోనీషియా సైనికాధికారులు ఖండించారు. (ఈ వార్త విడిగా ఇవ్వబడింది-స)

జకార్తాలోను పరిసరాల్లో నూ ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీని నిషేధించినా దాని నాయకులు రహస్యంగా మరోచోటికి పోయి తమ విధ్వంసక విప్లవ కార్యకలాపాల్ని కొనసాగించే ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడీ నిషిద్ధ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర స్థానం మంగాపళ్ళిమ జావాలోని పెలంపాంగ్ అను గ్రామం సమీపంలో ఉన్నట్లు భావించబడుతున్నది పశ్చిమజావాలో కల్లోలాలు సృష్టించి అల్లకల్లోలం కావించడానికే ఈ రహస్య కమ్యూనిస్టులు కృతనిశ్చయులై ఉన్నట్లు జకార్తావార్తాప్రతిక "పైర్"

6 ఎలుకలు ఒక్క మనిషికి సమానం

బరోడా, అక్టో 19

ఒక్కఎలుక ప్రతిరోజూ తన బరువుకు సరిసాగేటంత ఆహార ధాన్యాల్ని స్వాహా చేయగలదు. ఆరు ఎలకలు కలిస్తే ఒక మనిషికి సరిపడే ఆహారాన్ని భుక్తం చేస్తాయి.

అమెరికా సరిహద్దునా నివేదికనుండి ఉదాహరిస్తూ భారతాహారసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ.టి. పాయ్ నిన్న ఇక్కడ ఈవిషయం వెల్లడించారు. దేశ జనాభాతో పాటు ఎలుకల సంఖ్య కూడా హెచ్చిపోతున్నట్లూ యన పేర్కొన్నారు. దేశంలో ఆహారం కొరతకు కొంతవరకు ఎలుకలు కూడా కారణమంటూ శ్రీ పాయ్ మన దేశములో 2481 మిలియన్‌ల ఎలుకలున్నాయని చెప్పారు.

పైథన్ ఇరిగేషన్ ప్రాజెక్టు

హైదరాబాద్, అక్టోబరు 19

పైథన్ వద్ద గోదావరిపై నిర్మిస్తున్న ప్రాజెక్టువ్యయం రు 65 కోట్లు. ఇది పూర్తి అయినతర్వాత 5 లక్షల ఎకరాల భూమికి సేద్యపు నీరు లభిస్తుంది. ప్రధానిలాల్ బహదూర్ శాస్త్రి ఈప్రాజెక్టుకు నిన్న శంకుస్థాపనచేశారు. మరట్వాడాలోని నాల్గు జిల్లాలలోని పది తాలూకాలకు ఈప్రాజెక్టు వల్ల లాభము చేకూరుతుంది.

చెకోస్లవేకియా రాయబారి

న్యూఢిల్లీ, అక్టోబరు 19

భారత దేశములో చెకోస్లవేకియా రాయబారిగా జరోస్లావ్ కోవాటు నియమింపబడినాడు.

గోధుమ ఉత్పత్తిలో 50 శాతం పెరుగు దలకు అవకాశం

మెక్సికన్ గోధుమ విత్తనాల ద్వారా అధికోత్పత్తి సాధ్యం

న్యూఢిల్లీ, అక్టో 19

నాల్గో ప్రణాళికా కాలం ముగిసేనాటికి దేశంలో గోధుమ ఉత్పత్తి కనీసం 2 కోట్ల టన్నులు కాగలదని అధికార అంచానాల ద్వారా తెలుస్తున్నది.

1964-65 నుండి గోధుమ ఉత్పత్తి కోటి పదిలక్షల టన్నులనుండి యాభైశాతం పెరిగే అవకాశంవుంది. ప్రస్తుతం విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్న గోధుమ మొత్తాన్ని నిలిపివేయాలంటే అదనంగా 70 లక్షల టన్నుల ధుగోమ ఉత్పత్తి అవసరం.

ఈ అదనపు ఉత్పత్తికోసం దేశం మొత్తంలో ఒకకోటిఎకరాలభూమిలో కొత్తరకం మెక్సికన్ గోధుమ విత్తనాలువేసి అధికంగా పండిస్తారు.

ఈ కొత్తరకం మెక్సికన్ గోధుమ విత్తనాలను ఒకకోటి ఎకరాల భూమిలోవాడి, ఎరువులు, నీటి పారుదల సౌకర్యాలు సక్రమంగావుంటే నాల్గో ప్రణాళికాంతానికి 50 శాతం గోధుమ ఉత్పత్తిని వృద్ధిచేయవచ్చునని నిపుణులు హామీ ఇస్తున్నారు.

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖవారు పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో మొత్తం 10 వేల ఎకరాల భూమిలో ప్రస్తుతం ఈ కొత్తరకం ఉత్తమ గోధుమ విత్తనాల ఉత్పత్తి కార్యక్రమాలను అమలుచేశారు.

తద్వారా రైతులకు కావలసిన గోధుమ విత్తనాలను సమకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం మెక్సికోనుండి 260 టన్నుల ఈ ప్రత్యేక గోధుమ విత్తనాలను దిగుమతి చేసుకొన్నది. దేశంలోని పరిశోధన సంస్థలలో 50 టన్నుల మెక్సికన్ గోధుమ విత్తనాలు లభించాయి

1966 రాబి కాలంనుండి రైతులకు ఈ విత్తనాలు లభిస్తాయి.

పాకిస్తాన్ చే నాప్లాం బాంబుల ప్రయోగం

ఏర్ మార్షల్ నూర్ ఖాన్ ఒప్పుకోలు

పెషావర్, అక్టో 19

భారతతో జరిగిన ఇటీవలిపోరాటంలో పాకిస్తాన్ సేనలుభారతకు విరుద్ధముగా నాప్లామ్ బాంబులను ఉపయోగించిన విషయం నిజమే నని నిన్న ఇక్కడ పాకిస్తాన్ వైమానిక దళం ప్రధానాధికారి ఏర్ మార్షల్ నూర్ ఖాన్ అంగీకరించాడు.

గత రాత్రి ఇక్కడ వైమానికదళం ప్రధానకార్యాలయంలో విదేశీప్రతినిధి విలేకరులతో ముచ్చటిస్తూ పాకిస్తాన్ భారత సైనికశిబిరాలను ధ్వంసము చేయడానికిమాత్రమే నాప్లామ్‌బాంబులను ప్రయోగించిందని నూర్ ఖాన్ వివరించాడు.

ప్రాంతి ఈవిషయాన్ని బ్రిగేడియర్ జనరల్ సుశేంద్రో పడుపుతున్నాడు.

ఉత్తర సుమత్రాలో మెడాన్ అను రాష్ట్ర రాజధాని నగరంలో కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాన్ని నేడు వర్గాలు తగులపెట్టారు. అక్కడ పరిస్థితి తీవ్రంగా ఉన్నదని వార్తలు చేరాయి. ఈ సంఘటనల్లో ముగ్గురు తగులబడిపోయారు. ఒక జీపుకూడా కాలిపోయింది మరో పల్గురు గాయపడ్డారని అంటారా వార్తాసంస్థ వెల్లడించింది.

నిన్న జకార్తాలోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు, బాటిద్వారా పడుస్తున్న వార్తాప్రతిక కార్యాలయాలు సోదా చేయబడ్డాయి.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయంచేస్తున్న అమెరికా

ఆసియాలో శాంతికి భంగాన్ని కల్గిస్తున్నదని పి. కె. వెనర్జీ

మిలాన్, అక్టోబర్ 19

పాకిస్తాన్ నేరస్థ జాతిగా తయారైంది. కాధ్యకారహితమైన దాని నాయకత్వాన్ని మాత్రం ప్రోత్సహించినా పాకిస్తాన్ కేకాక పూర్తి ఆసియా ఖండానికి చేటుగా తయారవుతుంది; శాంతికి భంగం కల్గుతుంది అని వాషింగ్‌టన్‌లోని భారత దౌత్య కార్యాలయ మంత్రి పి. కె. వెనర్జీ సంపాదకీయ రచయితల సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు. పాకిస్తాన్ 1947 లోను మళ్ళీ 1965 లోను భారత దేశంలోని జమ్మూ కాశ్మీర్ భూభాగంపై దురాక్రమణకు దిగిందన్నారు.

పాకిస్తాన్ బాధ్యతాయుతంగా ప్రవర్తించేలా చేయాలని, యునైటెడ్ స్టేట్సు పాకిస్తాన్‌కు ఇస్తున్న సైనిక సహాయం అది భారతదేశంపై దురాక్రమణ జరిపేలా చేస్తున్నదని యునైటెడ్ స్టేట్స్ ఒకవైపు దానికి ఆయుధ సహాయాన్ని ఇస్తూ జాను ఏమీచేయజాలనని అన్నంత మాత్రాన దాని బాధ్యత తీరిపోలేదని వీరు స్పష్టపరిచారు.

లాహోర్ సియాల్‌కోట్ విభాగాలలో శత్రు చర్యలు

న్యూఢిల్లీ, అక్టోబరు 19

గత 24 గంటలలో పాకిస్తాన్ ఏకపక్ష యుద్ధవిరమణ ఉల్లంఘనల జరిపిందని జమ్మూ - కాశ్మీరు ప్రాంతములోని సమితి పరిశీలకులకు ఫిర్యాదు చేయబడినది.

దాదాపు అన్నివిభాగాలు కెరాన్, తిత్వాల్, ఉరి, పూంచు, మోహర్, రాజౌరి, నౌషేరా ప్రాంతాలలో ఫిరంగులు, మెషిన్‌గన్‌లతో భారత స్థావరాలపై దాడి జరుపుతూ తమ దురాక్రమణ పరిస్థితిని మెరుగు పరచుకొన చూస్తున్నారు తిత్వాల్ విభాగములో జరిగిన ఘర్షణలో కొందరు పాక్ సైనికులు గాయపడటము లేక మరణించడము జరిగింది.

అన్ని సందర్భాలలో పాకిస్తానీ కాల్పులకు భారత సైనికులు జవాబు చెప్పారు. శత్రు సైనికులు ముందుకు చొచ్చుకొని రాకుండా వారి ప్రయత్నాల నమ్ము చేశారు రాజౌరి విభాగములో భారత సైనికులు శత్రువులనుండి 87 రైఫిళ్ళు, 6 పాట్ గన్‌లు 6 లోడింగ్ గనులు పెద్దమొత్తములో మందుగుండు సామగ్రి పట్టుకున్నారు.

సియాల్‌కోట్, లాహోర్ విభాగములో పాకిస్తాన్ సైనికులు కందకాలు తవ్వుతున్నారని బార్డర్‌లనిర్మిస్తున్నారని తెలుస్తున్నది. సియాల్‌కోట్ విభాగములో ఫిలోరా సమీపములో పాక్ సైనికుల మద్దతుతో నలుగురు పాకిస్తానీలు పంటను కోసుకోపోవడానికి వచ్చారు. భారత సైనికులు కాల్పులు జరిపి వారిని తరిమికొట్టారు.

—+

హైదరాబాదు, అక్టో 19

ప్రభారోగ్యశాఖ డైరెక్టర్ డా॥ గులామ్ అహ్మద్ ఉద్యోగ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిట్టు తెలుస్తున్నది. 1965 నవంబర్ 7 న రిటైర్ కావలసిన డా॥ అహ్మద్‌కు 8 నవంబర్ 65 నుండి ఆరు నెలలపాటు సర్వీసు కాలాన్ని పొడిగించారు.

రొడీషియా ప్రధాని స్మిత్‌కు బ్రిటిష్ ప్రధాని బుజ్జగింపు

ఆఫ్రికా శ్రేయస్సు దృష్ట్యా ప్రయత్నం విరమించమని విల్సన్ విజ్ఞప్తి

లండన్, అక్టో 19

త్వరపడి స్వాతంత్ర్యం ప్రకటించుకోవద్దని, సంప్రదింపులకు తాము సిద్ధంగా ఉన్నామని, బ్రిటిష్ ప్రధాని, రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌కు ఆఖరు క్షణంలో విజ్ఞప్తి చేశారు.

ఇవాళే స్వాతంత్ర్యం ప్రకటిస్తున్నట్లు కూడా స్మిత్ బ్రిటిష్ ప్రధానికి హెచ్చరిక పంపారు. విదేశ శ్రేయస్సు కొరకూ, ఆఫ్రికా శ్రేయస్సు దృష్ట్యా త్వరపడి ఇట్టి చర్యకు పూనుకొనవద్దని బ్రిటిష్ ప్రధాని విల్సన్ స్మిత్‌కు విజ్ఞప్తి చేశారు.

చర్చలు విఫలం కావటం చేత రొడీషియా ప్రధాని వారం రోజుల క్రితమే లండన్ నుండి స్వదేశం వచ్చారు. తిరిగి చర్చలకు రమ్మని, అవసరమైతే తాము వైస్రాయ్ శాఖామంత్రి ఆర్డర్ కాటమీలినే రొడీషియా పంపుతామని కూడా స్మిత్‌కు బ్రిటన్ తెలియజేసినట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.

సంప్రదింపులకు తామన్నెట్లు ప్రతినిధి వర్గాన్ని పంపాలన్న ప్రతిపాదనను ప్రధాని విల్సన్ అంగీకరించారు.

ఐక్యరాజ్యసమితిలో రొడీషియా సభ్యత్వ

పశ్చిమ వారంలో అఫ్రికాలో జరుగనున్న ఆఫ్రికాదేశాల అగ్రనాయకుల సమావేశం ముగిసేవరకూ ఐక్యరాజ్యసమితిలో రొడీషియా వ్యవహారాన్ని వాయిదా వేయాలని ఆఫ్రికా, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు నిశ్చయించారు.

1961లో ఆమోదించబడిన రాజ్యాంగాన్ని శాశ్వతంగా ఉపసంహరించాలని బ్రిటన్‌ను కోరే తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితికి వెందిన ట్రస్టీషిప్ కౌన్సిల్‌లో ప్రతిపాదించాలని తన ప్రతినిధులు సూత్రప్రాయంగా అంగీకరించారు. కాని, అగ్రనాయకులు యథోచిత నిర్ణయాలు చేయకుండా దీనిని ప్రతిపాదించటంద్వారా వ్యతిరేకాలు కల్పించడం ఉచితం కాదన్న అభిప్రాయంతో దీని ప్రతిపాదన వాయిదా వేయదలచారు. ఈ తీర్మాన ముపాయిదాను అల్జీర్స్‌లో జరుగనున్న ఆఫ్రికా, ఆఫ్రికా దేశాల మహాసభ కూడా చర్చించే అవకాశం ఉన్నది.

రొడేషియా మాజీ ప్రధాని గఫిల్డ్ టాడ్, నిన్న లండన్ వెళ్ళటానికి విమానము ఎక్కుతున్న సందర్భములో ప్రభుత్వ గూఢ చారులు అటకాయించారు. స్వగృహానికి ఐదు మైళ్ళ పరిధి దాటి వెళ్ళకూడదని ప్రభుత్వమునియమము పెట్టింది.

టాడ్ 1958లో పదవిచ్యుతుడయినాడు. అప్పటినుండి, వీరు ఆఫ్రికా జాతీయవాదులను బలపరచుతున్నారు.

బ్రిటిష్ ప్రతిపాదనకు రొడీషియా తిరస్కృతి

పాలిస్‌బరి, అక్టో 19

రొడీషియా స్వాతంత్ర్య సమస్యను పరిష్కరించ తానికై కామన్ వెల్త్ ప్రధానుల బృందాన్ని పంపుతానన్న బ్రిటిష్ ప్రతిపాదనను రొడీషియా ప్రభుత్వం నిరాకరించింది.

రొడీషియా ప్రధాని ఇవాన్ స్మిత్ బ్రిటిష్ ప్రతిపాదన ఆచరణ యోగ్యముగా లేదని బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు పంపిన సందేశంలో తెలియజేశారు.

నాల్గో ప్రణాళిక తొలి సంవత్సర పథకం

ఈసంవత్సరాంతానికి అత్యవసర పథకంగా తయ్యారి

అహ్మదాబాద్, అక్టో 19

నాల్గో పంచవర్ష ప్రణాళిక తొలి సంవత్సరం పథకం వివరాలు ప్రస్తుత సంవత్సరాంతానికి సిద్ధపరచబడగలవని ప్లానింగు కమీషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నిన్న ఇక్కడ విలేకరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

ఈ తొలిసంవత్సర పథకం తయారయ్యే ముందు ప్లానింగు కమీషన్, యూనియను ప్రభుత్వమూ అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో సవరింపులో చర్చలు జరుపుతాయని కూడా శ్రీ అశోక్ మెహతా తెలిపారు.

నాల్గో ప్రణాళిక తొలి సంవత్సర పథకం అత్యవసర పథకంగా రూపొందించబడుతుందని మిగతా నాలుగేండ్ల పథకం కూడా ఇలాగే ఉండాల్సిన అవసరంలేదని శ్రీ అశోక్ మెహతా అన్నారు.

పౌరరక్షణ ఏర్పాట్ల విస్తరణకు నిర్ణయం

కొత్తఢిల్లీ, అక్టోబరు 18

కేంద్ర హోంమంత్రాంగపు పౌరరక్షణ సలహా కమిటీ నిర్ణయాన్ని అనుసరించి పౌరరక్షణ ఏర్పాట్లకింద ఉన్న ప్రాంతము ఇప్పటికన్నా బాగా పెట్లకు విస్తరిస్తుంది. ఈకమిటీ గత అదివారం కేంద్ర హోంమంత్రి నందా అధ్యక్షతన సమావేశమై పెక్కుముఖ్యమైన నిర్ణయాలతీసుకున్నది.

చాంద్రీ విళ్ళావను సం॥
ఆశ్వయుజ బహుళ దశమి
ఉ 6-46 ఉపరి ఏకాదశి తె 4-14
మఘ రా 11-55
పవ 12-47 మొ: 2-16 వరకు
స్మార్త 11 శ
[శాలివాహనశకము: 24-7-1887]
20-10-1965 బుధవారం

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 అక్టోబరు 1965 బుధవారం

ఇండొనీషియా పరిస్థితులు

ఆసియా ప్రగతికి ఇండొనీషియా పై ఆశలు పెట్టుకున్న రోజులు జ్ఞాపకం తెచ్చుకున్నపుడు ఈనాటి ఇండొనీషియా పరిస్థితులు విషాదకరంగా ప్రత్యక్షం కాకమానవు. స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ నుండి ఉత్తేజాన్ని గ్రహించి అహ్మద్ సుకర్నో ఇండొనీషియాను విముక్తం చేసిన రోజులు వేరు, అంతర్యుద్ధంతో నతమతమౌతున్న ఈ నాటి ఇండొనీషియా పరిస్థితులు వేరు. ఆఫ్రేషియా రాజ్యాల సంఘటితత్వానికి కృషి చేయాలన్న పూనికతో బాండుంగ్ సమావేశం జరిపించడంలో ముందంజ వేసిన ఇండొనీషియాకూ రెండో ఆఫ్రేషియా సమావేశం జరుగబోతుండగా అంతర్యుద్ధ పరిస్థితులకు గురైన ఇండొనీషియాకూ చరిత్ర పుటలు తిరుగవేసి చూస్తే పొలికలే లేవు.

ఆఫ్రేషియా సమావేశం అల్జీర్స్‌లో కితంసారి జరుగబోయినప్పుడు అల్జీర్స్‌లో విప్లవం సంభవించి వాయిదా పడవలసి వచ్చింది. ఇప్పుడు మళ్ళీ నవంబరులో ఆ సమావేశానికి సన్నాహాలు చేస్తుండగా ఇండొనీషియా వంటి ప్రముఖ ఆసియా రాజ్యం అస్తవ్యస్త పరిస్థితులలో పడింది. అయినా ఆఫ్రేషియా సమావేశాన్ని వాయిదా వేయించాలని చైనా, పాకిస్తాన్లు తాపత్రయ పడుతున్నాయి. వాటి మార్గంలోనే నడుస్తున్న ఇండొనీషియా కూడా ఆ పాటే పాడవలసి ఉంటుంది, లేదా చైనా నుండి బెదిరింపును స్వీకరించవలసి ఉంటుంది. ఆఫ్రేషియా సంఘటితత్వాన్ని తొలుత కోరిన రాజ్యాలే ఇప్పుడా సమావేశం వాయిదా పడడానికి తాపత్రయ పడడంలోని అంతరార్థం ఆ రాజ్యాల సామ్రాజ్యవాద మనస్తత్వం తప్ప మరేమీ కాదు. ఆఫ్రేషియా రాజ్యాలు సంఘటితమైతే చైనా ఆటకట్టుతుంది కాబట్టి ఇప్పుడు చైనా, దాని కనుసన్నలో మెలిగే రాజ్యాలూ ఆఫ్రేషియా సంఘటితత్వాన్ని మారు రూపంలో ప్రతిఘటిస్తున్నాయి.

ఈ పరిస్థితులమధ్య ఇండొనీషియాలోని ఆసియా శక్తులు క్షీణించాయి. ప్రెసిడెంట్ సుకర్నో తన నాయకత్వ ప్రయోజనాలకోసం ఇండొనీషియా ప్రేయస్సును ఆలోచించడం మానివేసి చైనాకు దాసోహమంటున్న వాతావరణాన్ని ఇండొనీషియన్లు గుర్తించారు. ఇటీవలి కాలంలో ఇండొనీషియాలో పేరుకు సుకర్నో పరిపాలన ఉన్నప్పటికీ పరిస్థితులను పెనవేసుకొనివచ్చి ప్రభుత్వాన్ని లెక్కచేయకుండా తానుగా ఐదిత్ నాయకత్వాన చైనా అనుకూల ఇండొనీషియా కమ్యూనిస్టు పార్టీ రాజ్యమేలింది. లేకపోతే భారత దౌత్య కార్యాలయాల పైన, భారతీయ సిబ్బందిపైన ఎన్నడూ అనుకోనంత స్థాయిలో రాతన కృత్యాలు జరుపవలసి వచ్చింది. భారత వైరుధ్యం ఇండియా - ఇండొనీషియాల మధ్య లేనేలేదు. కాని ఈ పావనంలా పండిందేమో అన్నట్లు కమ్యూనిస్టులు ఈ పరోక్షాధికారానికి తృప్తిపడక యావత్తు ప్రభుత్వాన్నీ హస్తగతం చేసుకోవాలని సుకర్నో అంగీకారంతోనే సెప్టెంబరు 30న విప్లవం తెచ్చినట్లు అర్థమౌతున్నది. కాని ఇండొనీషియాలోని సైన్యం అప్రమత్తంగా ఉండి ఈ విప్లవాన్ని అణచివేసింది. ఇప్పుడు ఇండొనీషియాలో కమ్యూనిస్టు వ్యతిరేకోద్యమం ముమ్మరించింది. కమ్యూనిస్టుల పేరు చెబితే ఇండొనీషియన్లు ఉడుకెత్తిపోతున్నారు. సాధారణంగా తన రాతన ప్రవృత్తికి అనువైన వాతావరణాన్ని సృష్టించుకోడానికి చైనా ప్రయత్నించడం మామూలైంది. భారత దేశంలో ఆ కృషి విఫలించింది. ఇక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థ అమలులో ఉన్నందున చైనా గూఢచారి చర్యలు కలిసి రాలేదు. కాని ఇండొనీషియాలో అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి చైనా శక్తులు సైన్యాన్నే వాడుకున్నాయి. చివరకు దెబ్బతిని అంతర్యుద్ధ వాతావరణాన్ని సృష్టించాయి. సుకర్నో ఎంతగా కమ్యూనిస్టులపట్ల దయజూపవలసిందని విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ఈనాడు ఇండొనీషియాలో ఆతని మాట ఖాతరు చేసేవారు కనిపించడం లేదు. ఇండొనీషియాలో సుకర్నో వ్యక్తిత్వం నశించిందనడానికి ఇదే నిదర్శనం.

సుకర్నో సెప్టెంబరు 30 వరకు చైనా అదృశ్య హస్తం నడిపించిన తీరున నడిచాడు. ఈనాడు ఇండొనీషియా జాతీయ సైన్యంచేత నడిపించబడుతున్నాడు. అయితే ఇండొనీషియాలో సుకర్నోను ఎందుకు పదవీచ్యుతుణ్ణి చేయడం జరుగలేదన్న ప్రశ్న వస్తుంది. దాదాపు 15 దినాల వదవీచ్యుతినే సుకర్నో అనుభవించాడు. కాని సైన్యం ఆయన గత చరిత్రను గౌరవించి మన్నించినట్లు కనిపిస్తున్నది. చైనా అంతరాత్మ ప్రవృత్తి ఇండొనీషియా సైన్యానికి అబ్బినట్లు లేదు. అబ్బి ఉన్నట్లయితే ఈపాటికి సుకర్నో ఏమయ్యేవాడో ఎవ్వరికీ తెలిసి ఉండేది కాదు. ఆఫ్రేషియా సంఘటితత్వంపట్ల ఇండొనీషియా సైనిక నాయకత్వానికి విశ్వాసం ఉందనడానికి సుకర్నోను ఇంకా ఇండొనీషియా నామమాత్ర నాయకుడుగా నిలబెట్టి ఆయన తప్పిదాలను ఆయన కళ్ళముందే ఆయన చేతులతోనే సవరింపజేస్తున్న పద్ధతియే నిరూపణగా నిలుస్తుంది.

భారత దౌత్య కార్యాలయ సిబ్బందిపైన జరిపినట్టి దన్యంలో పందవవంతైనా ఈ విప్లవ సందర్భంగా చైనా దౌత్య సిబ్బందిపైన జరిగిందో లేదో చైనా అప్పుడే కారాలు మిరియాలు నూరుతూ ఇన్నాళ్ళ పరిస్థితిని కూడా మర్చిపోయి బెదిరింపులు ప్రారంభించింది. చైనా బెదిరింపు ప్రతంచూస్తే చైనాకు ఇండొనీషియాకు ఎన్ని శతాబ్దాలుగా శత్రుత్వం ఉన్నదో తరు తొలగదోని సమస్యా పరిష్కారానికంటూ దురాక్రమణకే పూనుకొన్నదని చెప్పారు.

భారత పాకిస్తాన్ లమధ్య నిర్యుద్ధవు ఒప్పందం అమలుగాలని కీ॥ శే॥ నెహ్రూ ప్రతిపాదించిన విషయాన్ని ప్రస్తావించి, ఇప్పటికీ అందుకు సిద్ధంగా ఉన్నామంటూ, దురదృష్టవశాత్తూ ఇట్టి ఒప్పందానికి అవకాశం లేకుండా పాకిస్తాన్ చేసిందన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణ కాంక్షను వివరిస్తూ, భారత ప్రధాని దురాక్రమణను నిరోధించుటకు సైనిక వ్యూహరీత్యా మరే చర్యలు తీసుకున్నా సమ్మతమేనని తాము సైన్యాధిపతులకు చెప్పినట్లు వెల్లడించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ ప్రసంగిస్తూ, ఇక మీదట అమెరికా పాకిస్తానుకు ఆయుధాలు పంపితే, ఆ చర్యను శత్రుచర్యగా భారత ప్రభుత్వము పరిగణించాలని పలు ప్రధానిని కోరవలసిన సమయ మాసన్నమైనదని ప్రకటించారు

బొంబాయి మీదుగా ఢిల్లీ ప్రయాణం

ప్రధాని శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి ప్రత్యేక విమానంలో కొరంగాబాదు నుండి నేటి ఉదయం బొంబాయికి చేరుకున్నారు.

ఉదయంపదకొండుగంటలుకాగానే శ్రీ శాస్త్రి బొంబాయి నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. వీరి వెంట ప్రధాని కార్యదర్శి శ్రీ యల్. కె ఝా, శ్రీ సి. పి శ్రీవాస్తవా ఉన్నారు.

విమానాశ్రయంలో బొంబాయి గవర్నరు శ్రీ చరియన్, హరి సత్ముని, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ వాయక్ ప్రభృతులు వీడ్కోలు ఇచ్చారు.

ఆసియా అభివృద్ధి బ్యాంకు స్థాపన

భారత దేశ సుముఖత్వం

కొత్తఢిల్లీ, అక్టోబరు 19

ఆసియా అభివృద్ధి బ్యాంకు స్థాపనకు భారతదేశం చాలా సుముఖంగా ఉన్నది. ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంస్థ ఆసియా ఖండదేశాల అభివృద్ధికి ఇట్టి బ్యాంకు అవసరమని సూచిస్తున్నది. భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రాంగ సంయుక్త కార్యదర్శి సి ఎస్. కృష్ణమూర్తి 20వ తేదీ నుండి బాంగ్‌కాక్‌లో జరుగబోయే ఈ సంఘ సమావేశంలో పాల్గొనడానికి నిన్న బయలుదేరి వెళ్ళారు. ఈ బ్యాంకు స్థాపనకై యునైటెడ్ స్టేట్స్ 20 మిలియన్ డాలర్లు ఇస్తానని వాగ్దానం చేసింది. పారిశ్రామికంగా అభివృద్ధి పొందిన ఇతర దేశాలు గూడా ఈ బ్యాంకు పోషణకు అర్థికంగా తోడ్పడవచ్చు. ఈ బ్యాంకు ప్రధాన కార్యాలయము టోక్యోలో ఏర్పరచబడవచ్చును.

--+--

అంతరాతీయ మోసగాడు ప్రసాద్‌రావుకు ఐదేళ్ళ రతినశిక్ష

హైదరాబాద్, అక్టోబరు 19

ఎన్నో మారుపేర్లతో వ్యవహరించి ఎందరినో మోసం చేసిన అంతర్జాతీయ మోసగాడు కె. వి. ప్రసాద్ రావుకు అనేక నేరాలపై నిన్న సికింద్రాబాద్ అసిస్టెంటు సెషన్స్ జడ్జి కఠిన శిక్ష విధించారు.

గత సంవత్సరం మేనెలలో హైదరాబాదు ప్రత్యేక పోలీసు శాఖవారు ప్రసాద్ రావును అరెస్టు చేశారు. కేంద్ర నేరపరిశోధన సంస్థకు చెందిన ఉన్నత అధికారివని చెప్పి నగరంలోని ఒక ప్రముఖ వ్యాపారినుండి డబ్బులాగాలని అతను ప్రయత్నం చేస్తుండగా పట్టుబడ్డాడు.

ఇ న్నా, ఢిల్లీలాండు, మలయా, సింగపూర్ తదితర దేశాల్లో కూడా ఇటువంటి కార్యకలాపాలను ఈ నేరస్తుడు సాగించాడని పోలీసుశాఖవారి కథనం.

1955లో ఇతనిని పోలీసులు అరెస్టు చేసి జైల్లో తీసుకవస్తుండగా తప్పించుకొని పరారై పోయాడు. అనాటి నుండి రహస్యంగా నేరిగుతూ వచ్చాడు డాక్టర్ నని చెప్పి ఈ నేరస్తుడు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ కిరణాం ప్రసాదును కూడా ఒకసారి కలిశాడని తెలుస్తున్నది.

"భారత నౌకాయాన చరిత్ర"

నౌకాదళోద్యోగి వ్రాసిన గ్రంథం ప్రతి రక్షణ మంత్రికి బహూకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 19

భారత నౌకాదళానికి చెందిన రిటైర్డ్ కె. శ్రీధరన్ తాను రచించిన "భారత నౌకాయాన చరిత్ర" అనే పుస్తకం తొలి ప్రతిని రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్‌కు బహూకరించారు. భారత ప్రభుత్వ ప్రచురణలశాఖ వెలువరించిన యీ పుస్తకానికి రక్షణమంత్రి "తొలిపలుకు" వ్రాశారు.

రక్షణ మంత్రి శ్రీధరన్ యిచ్చుకుంటున్న సమయంలో విభాగంలోనిచ్చిన వ్యక్తిగతోద్యోగాలు ఉన్నతోద్యోగిగా పనిచేస్తున్నారుఆయన భారత నౌకాదళంలో 21 సంవత్సరాల క్రితం చేరారు. ఈయన మద్రాసు విశ్వవిద్యాలయం పట్టభద్రులు. సైనిక పతకాలలో సాయుధ దళాలకు చెందిన విషయాలను గురించి ఆసక్తికరంగా వ్యాసాలు వ్రాస్తూవుంటారు.

"పోస్టాఫీసులలో జీవిత బీమా ప్రీమియముల చెల్లింపు

పాలసీదారులకు

ఎల్.ఐ.సి. కలిగించిన సౌకర్యం

బొంబాయి, అక్టోబరు 19

జీవిత బీమా ప్రీమియములను ఇక మీద పోస్టాఫీసులలో చెల్లించే ఏర్పాట్లు చేయబడ్డాయి.

జీవిత బీమా శాఖాలయాలుగాని బ్యాంకు సౌకర్యాలుగాని లేని గ్రామాలలోనివారు. తమ ప్రీమియములను పంపుటలో పడే ఇబ్బందులను తొలగించాలనే తలంపుతో, బీమా సంస్థవారు, తపాలాశాఖ అధికారులతో సంప్రదించి వీరిరోధనా ప్రాతిపదిక మీద కొన్ని తపాలా కార్యాలయాలకు ప్రీమియములను, వసూలుచేసే కార్యక్రమ మను రెండు సంవత్సరాల క్రితము అప్పగించారు. ఈ పద్ధతి బీమా సంస్థ అధికారులకు చాలా వీలుగా ఉన్నదని తేలినందున, ఇపుడు ఈ సౌకర్యాన్ని దేశవ్యాప్తముగా ఉన్నతపాలా కార్యాలయాలలో, జీవిత బీమా సంస్థలోని ప్రతి శాఖాలయంలోనూ ప్రీమియములను చెల్లించే అవకాశము కలిగించబడింది.

ఆఫ్రేషియా సమావేశానికి మలేషియా

ఆహ్వానంకోసం ప్రాధేయపడబోనని టుంకు

కౌలాలంపూర్, అక్టోబరు 19

ఆఫ్రేషియా సమావేశానికి మలేషియా అహ్వానింపబడితే మిత్రత్రాంగానేమి ప్రాధేయపడబోనని మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ నిన్న ప్రకటించాడు. ఆఫ్రేషియా సమావేశానికి మలేషియాను పిలువాలా లేదా అనే అంశం ఇంకా పరిశీలనలోనే ఉంది. ఈ ప్రతిపాదన వచ్చినప్పుడు చైనా, పాకిస్తాన్‌లు, ఇండొనీషియా పూర్తిగా వ్యతిరేకించడానికి సిద్ధంగా ఉన్నాయి.

మలేషియాను ఆహ్వానిస్తే తానే స్వయంగా ఆఫ్రేషియా సమావేశానికి హాజరౌతానని టుంకు నిన్న విలేకరులతో అన్నాడు.

మలేషియాను ధ్వంసం చేయాలన్న ఉద్యమాన్ని మళ్ళీ ప్రారంభించనందుకు కోర్కె తీరిగి ఇండొనీషియన్లకు విజ్ఞప్తి చేయడం పట్ల టుంకు విచారం వ్యక్తపరిచాడు. ఇప్పటివరకూ మలేషియాలో ఒక్క అడుగైనా తాను సాధించలేదనికోర్కె ఈపాటికగ్రహించాలని ఆయన పేర్కొన్నాడు.

నిజామాబాదులో కల్తీపాల వర్తకులకు జరిమానాలు

నిజామాబాద్, అక్టోబరు 19

ఈ జిల్లాకు పేర్కొనబడ్డ పాలనమ్మువారు కల్తీ పాల నమ్మినందుకు నిజామాబాద్ మునిసిపల్ ఆహార ఇన్స్పెక్టరు కె. యల్. శర్మ 1964 సంవత్సరపు ఆహార కల్తీ నిరోధకచట్టము క్రింద నేరములు మోపగా గౌరవ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ డి. మధుసూదనరావు ఈ నెల 16 తేదీన వారికి క్రింద పేర్కొన్న విధముగా జరిమానాలు విధించారు. గంగారాం, (పంగా, లోకావ్, రు. 800); దత్తారావు. (బజిరంగ్ దూధ్‌సర్, నిజామాబాద్ రు. 800); నరసయ్య (దివ్పల్లి, రు. 800); పోస్సాని (గుర్బాబాది, నిజామాబాద్ రు. 100); పంతరెడ్డి గంగారాం, (గుర్బాబాది, నిజామాబాద్, రు. 800).

అణుబాంబు తయారు చేయు బోమని ప్రధాని పునరుద్ఘాటన

పదేండ్లలో రక్షణ సాధనాల స్వయం సమృద్ధి సాధనకు పిలుపు

కౌరంగాబాద్, అక్టోబర్ 19

భారతదేశం అణుబాంబులను తయారు చేయ కూడదని నిశ్చయించినట్లు భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటించారు. మహారాష్ట్ర పర్యటన పూర్తి చేసుకొని తిరిగి ఢిల్లీ వెళుతున్న సందర్భంలో జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి ఈ విషయం చెప్పారు.

ఇదే విధానాన్ని దేశం శాశ్వతముగా అనుసరించనున్నదా అని ఒక విలేకరి ప్రశ్నించగా, "ఈ ప్రశ్న మరలా అడగండి" అని ప్రధానిఅన్నారు.

కరాచీలోని మన హైకమిషనర్ కార్యాలయానికి కలిగించిన నష్టానికి పాకిస్తాన్ పరిహార మివ్వాలని, అలా ఇవ్వకపోతే, తదను గుణమైన చర్యలు తీసుకొంటామని ప్రధాని వివరించారు. ఇందుకు తీసికొనవలోయే చర్యల స్వభావాన్ని వివరించటానికి శ్రీ శాస్త్రి నిరాకరించారు.

భారతదేశం తోడి సంబంధాలను చక్కబరచుకోవాలని చైనా యత్నిస్తున్న సూచనలు తమకు గోచరించటములేదని కూడా భారత ప్రధాని చెప్పారు. భారత, చైనా వివాద పరిష్కారానికి మధ్యవర్తిత్వం నెరపుతానని రొమేనియా తెలువలేదనీ, భారత ప్రభుత్వం అటువంటి మధ్యవర్తిత్వానికి అంగీకరించలేదనీ, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ వివరించిన విషయాన్ని ప్రధాని పత్రికా ప్రతినిధులకు గుర్తుచేశారు.

భారతదేశంలో సంకీర్ణ మంత్రివర్గాన్ని ఏర్పరచే సమస్య లేదనీ ఈ సూచనను ఆశ్రయించి పతిపక్ష పార్టీలు కూడా చేయలేదని అన్నారు. ప్రతిపక్షాల సహకారాన్ని తప్పక స్వీకరిస్తామని అని తమ సహకారాన్ని అందజేస్తున్నాయనీ కూడా ప్రధాని చెప్పారు.

స్వయ శక్తిపై ఆధారపడాలని

విజ్ఞప్తి

ఇక్కట్టు జరిగిన మహారంగ సభలో ప్రసంగిస్తూ భారత ప్రధాని శ్రీ శాస్త్రి దేశం రానున్న పదిసంవత్సరాలలో రక్షణావసరాలను స్వయంశక్తిపై కూర్చుకొన గలిగిన శక్తిని సాధించాలనీ దానిని సాధించుటకు ప్రజలు అవసరమైన త్యాగాలకు వెనుదీయ రాదని విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు లక్షమంది ప్రజలు హాజరయినారు. మహారాష్ట్ర శాంగెను అధ్యక్షులు శ్రీ వినాయకరావు పాటిల్ ఈ సభలో శ్రీ శాస్త్రికి వాలుగులక్షల రూపాయలు దేశరక్షణ నిధికి సమర్పించారు.

తాము దేశములో ఏ మూలకు పోయినా ప్రజల్లో మాతనోత్తేజం దేశరక్షణాదీక్ష కనబడుతున్నాయనీ దేశములో విప్లవ వెల్లువ పొంగిపొరలుతున్నట్లు గోచరిస్తున్నదనీ ప్రధాని చెప్పారు.

కాశ్మీరువిషయంలో భారత ప్రజల మనస్తత్వాన్ని, ఎట్టి పరిస్థితులలోనూ భారతదేశ భూభాగంలో అంగుళము మేరకూడా విడువమనీ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు గుర్తించాలని ప్రధాని శాస్త్రి హెచ్చరించారు. అభరుకు భారతదేశంలోని ముస్లీంలు సహకారము కాశ్మీరు, పాకిస్తాన్‌కు పోవాలని కోరటం లేదన్నారు.

వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలనే భారతదేశము కోరుతున్నదనీ ఈ సంధ్యా ప్రతిపాదనను నిరాకరించిన పాకిస్తాన్‌లోని భారతీయుల సమస్యా పరిష్కారానికి, అదేసంధ్యా భారతదేశము చేసుకొన్న ఒప్పందమే కారణమని శ్రీ శాస్త్రి వివరించారు. కాని పాకిస్తాన్ భారతదేశపు శాంతిశాసుక

నపిస్తుంది తన మాట వినని పాళ్ళపట్ల చైనా ఎలా ప్రవర్తిస్తుందో ఎంత రాతుసంగా వ్యవహరిస్తుందో మూడేళ్ళ క్రితం భారత దేశం అనుభవించింది. ఇప్పుడు ఇండొనీషియా అనుభవిస్తున్నది; రేపు ఈ అనుభవం పాకిస్తానుకు కూడా రావచ్చు. ఆఫ్రేషియా సంఘటితత్వానికి గొడ్డలి పెట్టుపెట్టి తన చైనా సామ్రాజ్యవాదాన్ని విస్తరించజూస్తున్న ఈ "అదృశ్యహస్తం" అన్ని ఆఫ్రేషియా దేశాలలోనూ పనిచేస్తున్నది. ఇండొనీషియాలోని జాతీయ శక్తులు ఈ అదృశ్య హస్తాన్ని గుర్తించి సమయానికి తగు చర్యలు గైకొని అప్రమత్తంగా వ్యవహరించడం ఇతరఆఫ్రేషియా దేశాలకు కనువిప్పుకావాలి

అత్యవసర పరిస్థితులవల్ల విద్యాపథకాల్లో కోత

రామంతాపురం పాలిటెక్నిక్ విద్యార్థి సంఘ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, అక్టోబర్ 19

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రస్తుత అత్యవసర పరిస్థితులవల్ల ముఖ్యముగా వాణిజ్య ప్రణాళిక ప్రథమ సంవత్సరములో అనేక ఇబ్బందులకు పాల్పడ వలసివచ్చునని, మొదట అనుకొనినరీతిగా అనేక పథకములను మనము నిర్వహించలేక పోవచ్చునని, ఈదృష్ట్యా మొదటిదెబ్బ విద్యాభివృద్ధి పథకములకు తగలవచ్చునని హెచ్చరిక చేశారు. కాని సాంకేతిక విద్యాభివృద్ధికి మాత్రము పలాటి అంతరాయము కలుగక పోవచ్చునని కూడా ఆయన అన్నారు.

హైదరాబాద్ సమీపములో నిర్మించిన రామంతాపురములోగల జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నికు సంస్థ విద్యార్థి సంఘమునకు నిన్న ప్రారంభోత్సవము కావిస్తూ ముఖ్యమంత్రి పాలిటెక్నికు ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో వివిధ సాంకేతిక విద్యలలో లోప్యులు ఏర్పాటుచేసి ఇప్పుడేర్పాటైతున్న పరిశ్రమల్లోను ముమ్మరంగు పర్యవడగల పరిశ్రమలలోను పనిచేయుటకు అర్హులైన సాంకేతిక నిపుణులను సిద్ధము చేయ్యాలని తాను సాంకేతిక విద్యాశాఖాధికారులకు ఆదేశాలిచ్చానని వ్యక్త పరిచారు.

పాకిస్తాన్ మరియొక దఫా ఇండియాతో పోరాడుటకు ఆదుర్దా చూపుతున్నదని అట్లు పాకిస్తాన్ చేసినట్లయిన అది తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వచ్చునని ఆయన అన్నారు. పాకిస్తాన్ దురాక్రమణ సందర్భమున ఆంధ్రులు జాతిమత పాంచరస్యాన్ని ప్రదర్శించి ఆందోళనలేలేకుండా ఉన్నందుకుమన ప్రధాని శ్రీ శాస్త్రి మనలను ప్రశంసించారని ముఖ్యమంత్రి ఈ సందర్భమున వెల్లడి చేశారు.

ఈ సందర్భమున ముఖ్యమంత్రి విద్యార్థి వసతి గృహానికి ప్రారంభోత్సవము జరిపి అమరనేత జవహర్‌లాల్ నెహ్రూ కాయా చిత్రాన్ని ఆవిష్కరించారు.

పాలిటెక్నికు ప్రిన్సిపాలు ఖయ్యూం ఖాన్ పాఠశాల చరిత్ర మక్కువముగా వివరిస్తూ పద్మభూషణ అక్బర్ అలీ ఖాన్ విశేషముగా ఇచ్చిన 7 ఎకరాల ఖాళీ స్థలము 50,000 రూపాయలతో ఈ పాఠశాల ప్రారంభించి ప్రస్తుతము 20 ఎకరాల భూమికి 8 లక్షల నిధికి ఈ పాఠశాల అధిపత్యము వహించిందని వ్యక్త పరిచారు.

పద్మభూషణ అక్బర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పేటురంగములో ఇట్టి సంస్థ లనేకములు ఏర్పడాలని, ప్రస్తుత పరిస్థితులలో మన దేశములో సాంకేతిక విద్యాభివృద్ధి దృష్ట్యా అనేకమంది సాంకేతిక విద్యలో శిక్షణ పొందినవారు అవసరమని వ్యక్త పరిచారు.

డా॥ జి. యస్. మేల్కోటే తన అధ్యక్షోపన్యాసములో మనకు పాకిస్తాన్ పట్లలో విరోధములేదని, మన విరోధమంతా పాకిస్తాన్ ప్రభుత్వముతోనేనని విశదీకరించారు.

శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానంద రెడ్డి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు పంచి పెట్టారు.

సర్దార్ స్వర్ణసింగ్-గ్రోమికో మంతనాలు

గ్రోమికో స్వదేశ ప్రయాణం సందర్భంగా సమీక్ష

న్యూయార్క్, అక్టో 19

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికోను నిన్న సాయంత్రం కలిసి గంట సేపు ఇండో-పాక్ వివాదాంశాల్ని గురించి చర్చించారు.

సర్దార్ స్వర్ణసింగ్ ఈ సందర్భంగా గ్రోమికో వద్ద వీడ్కోలు పుచ్చుకున్నారు. గ్రోమికో నేడు క్యూబాకు బైలుదేరి వెళ్తున్నారు. అక్కడ నుండి ఆయన మాస్కోకు చేరుకుంటాడు.

నిన్ననే పాక్ విదేశాంగ మంత్రి భుట్టో కూడా గ్రోమికోను కలిశాడు.

భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గం మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 19

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారా

పల్లవ రాజుల కాలం నాటి విష్ణు విగ్రహాలు

తిరువత్తి పురంలో లభ్ధి

న్యూఢిల్లీ, అక్టోబరు 19

తిరువత్తి పురంలో వేదపురీశ్వర దేవాలయంలో పల్లవ కాలంనాటి విష్ణు విగ్రహాలు కనిపించాయని భారత పురావస్తు శాఖ ప్రకటించింది. అతి పల్లవరాజుల కాలంలో యీ దేవాలయం నిర్మించబడి వుండవచ్చు. అయితే చోళవంశపు రాజైన మొదటి రాజరాజు కాలంలో యీ దేవాలయానికి ప్రస్తుత రూపు కల్పించబడి వుండవచ్చు. ఇక్కడి జిల్లాలో సాండూరువద్ద కర్నూలు జిల్లాలో శాండపాడువద్ద గల రెండు దేవాలయాలు తొలిచాళుక్య రాజుల కాలం నాటివని నిర్ధారణగా తేలిందని కూడా పురావస్తుశాఖ ప్రకటించింది. అవి క్రీ. శ. 700 ప్రాంతంలోనూ లేదా అంతకు పూర్వమో నిర్మించబడ్డాయి.

భారత ప్రభుత్వం ఆహార, వ్యవసాయ మంత్రాంగం

రీజనల్ డైరెక్టర్ (ఆహార) సదరన్ రీజన్ 129, మౌంట్ రోడ్ మద్రాసువారు మచిలీపట్నంలో తిని వేయుట పంపుట, నిర్వహణ రవాణాలకు కంట్రాక్టర్ల నియామకమునకు 1-11-65 సా॥ 4-0గం. వరకు అందు నట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు. అంచనాఖరీదు రెండు లక్షలరూపాలకు పైగా టెండర్ ఫారముల ఖరీదు నిమిత్తము రు. 15/- ఇతర వివరములకు 20-10-65 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి. DA-27(166)/65



గురువారం అక్టోబర్ 21

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వార్తలు కమత వివరణ. 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని. 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా. 7-15 ప్రాంజలి, 7-30 పి. సావిత్రి దేవి, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం॥వా, 8-15 సంకీర్తనము. 8-30 విజయవాడ వలె.

11-45 మాధ్యమిక పాఠశాలలకు.

12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు(ఉర్దూ), 1-30 అం॥వా, 1-40 హిం॥వా. 1-50 తె॥వా, 2-00 సుగం సంగీత్. 2-10 ఉ॥వా, 2-20 అలీ అక్బర్ ఖాన్: సరోద్.

5-30 స్థానిక ప్రకటనలు. 5-35 విజయవాడ వలె. 6-00 అం॥వా, 6-05 విజయవాడ వలె, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె॥వా, 7-15 దీక్షధరలు, 7-30 చతురంగం, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో మ్యూస్ రిల్, 8-45 సుగం సంగీత్; శ్యామలా దేవి, 8-55 టావిక్ ఫర్ టుడే, 9-00 అం॥వా 9-15 ఉ॥వా, 9-30 కవి గోష్ఠి, 10-00 బడేగులాం అలీఖాన్, 10-30 అం॥వా. 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 పి. సావిత్రిదేవి. 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 పి. సావిత్రిదేవి.

60.12 మీ (4990 కిలోసై)

5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె॥వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 గానసుధ, 8.55 హైదరాబాదు ఎ వలె. 9-15 ఫోకస్, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-00 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 10-30 హైదరాబాదు ఎ వలె. 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

6-30 ప్రసార విశేషాలు, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని. 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా, 7-15 ప్రాంజలి, 7-30 సంగీత శిక్షణ, 7-45 షేక్ చినమౌలా సాహెబ్: నాదస్వరం, 8-00 అం॥వా. 8-15 హిం॥వా, 8-30 హైదరాబాదు వలె.

11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 గానసుధ. 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 షేక్ చినమౌలా సాహెబ్; నాదస్వరం. 1-30 వాద్య సంగీతము, 1-40 హిం॥వా. 1-50 తె॥వా.

5-30 స్థానిక ప్రకటనలు. 5-35 గ్రామలక్ష్మి, 5-50 బాలవిహార్, 6-00 పద్యపఠనం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె॥వా, 7-15 హైదరాబాదు వలె, 7-30 చతురంగం రూపకము, 7-45 రాగం, తానం, పల్లవి: వాసా కృష్ణమూర్తి: వీణ, 8-30 రేడియో మ్యూస్ రిల్, 8-45 విరామ సంగీతం, 8-55 టావిక్ ఫర్ టుడే, 9-00 అం॥వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతము. 9.30 కవిగోష్ఠి, 10-00 సంగీత రూపకముల నుండి పాటలు, 10-30 అం॥వా, 10-35 ప్రసార సమాప్తి.

'మమ్మల్ని చంపినాసరే తిరిగి వెళ్లజాలము'

జమ్మూ శిబిరాల్లో బ్రతుకుతున్న పాకిస్తానీ కాందిశీకుల గోడు

శ్రీనగర్, అక్టోబర్ 19

జమ్మూ రాష్ట్రంలోని శరణార్థి శిబిరాలలో ఉంటున్న పాకిస్తానీ కాందిశీకులు చాలమంది తిరిగి పాకిస్తాన్‌కు వెళ్లాలంటే అనుమతి తెలుపుతున్నారని కాశ్మీర్ ముఖ్యమంత్రి జి. యం. సాదిక్ ఇక్కడ తెలియజేశారు. ఇటీవల అయన జమ్ము వెళ్ళినప్పుడు సియాల్‌కోట గంగరంనుండి వచ్చిన కొందరు పాకిస్తానీ కాందిశీకులతో మాట్లాడాడట. మీరు మమ్మల్ని ఇక్కడ చంపివేసినా ఇష్టపడతాంగాని మళ్ళీ పాకిస్తాన్‌కు మాత్రం వెళ్ళం" అనివారు కాశ్మీర్ ముఖ్యమంత్రితో మొరపెట్టుకున్నారు

మొత్తంమీద లక్షమంది కాందిశీకులున్నారని వారిలో ఎక్కువమంది చాంబ్ సెక్టరియన్ రంగాలనుండి వచ్చినవారనీ సాదిక్ విలేఖరులకు వివరించారు.

పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకుల ధోరణి ఇలా ఉండగా పాకిస్తాన్ అగ్రస్థావరాలలో నిలిచి యుద్ధం కావించిన సైనికులకే మూడు నెలలుగా జీతాలు అందలేదని కాశ్మీరీయం సియాల్‌కోట రంగంలో సరిహద్దులవరకు వెళ్ళి పర్యటించినప్పుడు తెలియవచ్చిందని కాశ్మీర్ ముఖ్యమంత్రి పాకిస్తాన్ విలేఖరులతో సూచిస్తూ తెలిపాడు సియాల్‌కోట రంగంలో భారత సైనికులు పట్టుకున్న పాకిస్తానీ సైనికుల్ని కలిసి పాకిస్తాన్ మాట్లాడారు. మూడు నెలలు జీతాలు లేకుండా పాకిస్తాన్ సైనికులు అగ్రస్థావరాల్లో పనిచేసిన తర్వాత ఒకసారి జీతాలిచ్చారట. అందులో ఏడు రోజుల జీతము పాకిస్తాన్ యుద్ధనిధి క్రింద తోసుకొని మరి తెల్లించినట్లు పాక్ సైనికులు తెలియజేశారని పాకిస్తాన్ అన్నాడు.

190 మంది ఆధ్యాపకులకు సహాయం

విశ్వవిద్యాలయగ్రాంట్లసంఘం చే

న్యూఢిల్లీ, అక్టోబర్ 19

"విజ్ఞాన శాస్త్రం, ఇంజినీరింగు, టెక్నాలజీలలో పరిశోధనలు నిర్వహించటానికి, లేదా వైజ్ఞానిక కృషిని నిర్వహించటానికి విశ్వవిద్యాలయాల లోనూ కళాశాలల్లోనూ పనిచేస్తున్న అధ్యాపకులకు ఆర్థిక సహాయము ఇచ్చే పథకం క్రింద 1965 - 66 లో, అదనముగా సహాయం యివ్వటానికి విశ్వవిద్యాలయ గ్రాంట్లసంఘం 190మంది అధ్యాపకులను యెన్నిక చేసింది. ఇందుకుగాను రూ॥ 2,00,160 గ్రాంటు మంజూరు చేసింది.

అమెరికా దౌత్య కార్యాలయం ముందు ఢిల్లీ ప్రజల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 19

దాదాపు 600 మంది జనసమూహం జనసంఘము పతాకాలు ధరించి యీ ఉదయము అమెరికా రాయబార కార్యాలయము ముందు ప్రదర్శనలు జరిపారు. ఇండో-పాక్ వివాదము సందర్భముగా అమెరికా అనుసరించిన భారత వ్యతిరేక వైఖరిని వీరు నిరసించారు.

అమెరికా వార్తాపత్రికలు "టైం," "న్యూస్ వీక్"ల ప్రకటనను అవి కావించిన అవమత్య ప్రచారాలపట్ల ఆక్షేపణ సూచకముగా ఈ ప్రదర్శనకు అమెరికా దౌత్య కార్యాలయము ముందు తగుల పెట్టారు.

ప్రదర్శకుల తరపున ఒక ప్రతినిధి అమెరికా కౌన్సిలర్‌ను కలిసి కాశ్మీరును పాకిస్తాన్‌కు అప్పగించ పెట్టాలని అమెరికా కావిస్తున్న ఒత్తిడుల్ని నిరసిస్తూ మెమోరాండం అందజేశారు.

పి. ఎల్. 480 నిధుల క్రింద అమెరికా ఇస్తున్న ఆహారధాన్యాలుకూడా నయాచాతుర్యాన్ పూర్వకముగా ఇస్తున్నవి కాదనీ వాటికి భారత దేశము డబ్బు తెల్లిస్తున్నదని ఈ నప్పుయిలపేరు చెప్పి అమెరికా భారత దేశముమీద ఒత్తిడి తేవడానికి. ప్రయత్నించడము కూడదని వ్యవహారమనీ మెమోరాండములో స్పష్టపరుపబడింది.

దేశ స్వయం సమృద్ధి కృషి

శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

అనంతపూర్, అక్టో 19

భారతదేశం స్వయం సమృద్ధిని సాధించి, ఆర్థిక సుస్థిరతను పెంపొందించుకోవాలని మొన్న ఇక్కడి ప్రసంగిస్తూ కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య వక్కాణించారు.

చైనా, పాకిస్తాన్‌లతో మనయుద్ధం దీర్ఘకాలం కొనసాగే అవకాశంవుంది. ఏవిదేశీ సహాయం లేకుండానే మనము ఈ శత్రువుల్ని ఎదుర్కోవాలి. రెండు యుద్ధరంగాలలో మనం సాహసముతో ధైర్యంగా నిలిచి పోరాడాలని శ్రీ సంజీవయ్య విజ్ఞప్తిచేశారు.

ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ సంజీవయ్య ఉపన్యసించారు. కేంద్ర డిప్యూటి సర్వసైన్యాధ్యక్షుడు శ్రీ రఘురామయ్య అధ్యక్షత వహించారు. యువకులు జాతి మత విభేదాలను తొలగించి ఐక్యంగా దేశ అభివృద్ధికి కృషిచేయాలని వారు ఉద్బోధించారు.

కాంగోలో కింబా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం

లియోపాల్డువిల్, అక్టో 19

కాంగోలో కొత్తగా 19 మందితో కూడిన నేషనల్ యూనియన్ ప్రభుత్వము నిన్న ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షుడు కసావుబూ ఇవరెస్టు కింబా వాయకత్వానగల ఈ ప్రభుత్వంచే ప్రమాణస్వీకారం చేయించాడు.

ఈ కొత్త కింబా ప్రభుత్వంలో బరరఫ్ అయిన ప్రధాని మోసే చోంబే సన్నిహిత మాజీ అనుయాయులుఇద్దరు కూడా చేర్చుకోబడ్డారు తన కొనాకో పార్టీ వాయలేషుండా ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా చోంబే కావించిన ఛాలెంజిని కాదు పాటించే ప్రభుత్వం ఏర్పాటు చేశాక నీకొనాకోపార్టీవారు లేకుండా ప్రభుత్వం యేర్పాటుచేయడము ఏమీ ఇబ్బందికరంకాలేదనీ కింబా అన్నాడు.

చోంబే వాయకత్వానగల కొనాకో పార్టీ ఇప్పుడు కాంగో పార్లమెంటులో కింబా ప్రభుత్వానికి పూర్తి ప్రతిపక్షంగా వ్యవహరిస్తుంది.

గణితశాస్త్రవేత్త కుమారి శకుంతలాదేవి నైపుణ్యాప్రదర్శన

మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రశంస

హైదరాబాద్, అక్టో 19 (మా. వి.)

అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త కుమారి శకుంతలాదేవి నిన్న సమాచార పౌరసంబంధాల శాఖా కార్యాలయావరణయందు ఏర్పాటైన ఒక సమావేశంలో తన గణితశాస్త్ర నైపుణ్యాని ప్రదర్శించింది. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈసమావేశమునకు అధ్యక్షత వహించారు.

అనేక గణితశాస్త్ర విద్యార్థులు అధికారులు, మంత్రి గురుమూర్తి తల్లి పరిషత్తు అధ్యక్షుడు శ్రీ భోజిరెడ్డి ఆమెకు చెక్కు చిక్కు ప్రశ్నలు ఇచ్చారు. ఆమె వాటికి తక్షణాలమీద జవాబులు చెప్పింది.

హైదరాబాదు కలెక్టరు శ్రీ వాసుదేవరావు కుమారి శకుంతలాదేవి సోవియట్ రష్యా చైనా యూగోస్లావియా కమ్యూనిస్టు రాజ్యాలు కప్పు ప్రపంచములోని దాదాపు 120 దేశాలను సందర్శించి అచ్చట తన గణితశాస్త్ర నైపుణ్యాన్ని ప్రదర్శించి అచ్చటి గణితశాస్త్రవేత్తల మన్ననలు పొందిందని"వెల్లడిచేశారు.

28 అంకెలుగల ఒక మొత్తానికి క్యూబ్‌రూట్ చెప్పడం, తేదీ, నెల సంవత్సరం ఇస్తే ఆనాటి వారంపేరు చెప్పడము. తారీఖు ఏదైనా ఎన్నుకుంటే మొత్తం సంవత్సరముమీద ఆ తారీఖు ఏనెలలో ఏ వారం నాడు వస్తుందో చెప్పడం కుమారి శకుంతల అవలీలగా ప్రదర్శించింది. ఆమె తన ఛలోక్తులు, చమత్కార ప్రసంగాలతో కూడా ప్రేక్షకుల నాకర్షించుకుంది.

ఈగణిత నైపుణ్యప్రదర్శన అనంతరం మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఆమెకు సమాచారశాఖ తరపున రు. 126లు బహూకరించారు. ఆమె తనకు వేసిన పూలమాల వేలం వేయగా రు. 25లు మంత్రి శ్రీ గురుమూర్తినుండి, పుష్పగుచ్ఛం వేలం వేయగా రు. 5 సమాచారశాఖ డైరెక్టరునుండి లభించాయి. వాటిని ఆమె జాతీయ రక్షణ నిధికి సమర్పించారు. ఆమె చెప్పిన సమాధానం తప్పు అని వివాదంతెచ్చి పందెం కట్టి ఓడిన ఒక విద్యార్థివల్ల కూడా మరో రు. 2 జాతీయరక్షణ నిధికి విరాళంగా లభించాయి.

అనంతరం సాహిత్య దినోత్సవ సందర్భంగా సమాచార కేంద్రం నిర్వహించిన వ్యాసలేఖా రచనలు, చిత్ర రచనల పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులకు మంత్రి శ్రీ గురుమూర్తి బహుమతులు పంచిపెట్టారు.

రాష్ట్ర విద్యా విధానంలో తీవ్రమైనమార్పులు

కొఠారీ కమిషన్ నివేదిక ప్రాతిపదికపై బోధనా ప్రణాళిక రచనకు నిర్ణయం

హైదరాబాదు, అక్టోబరు 19

రాష్ట్ర విద్యా విధానాన్ని పూర్తి వ్యవస్థీకరించుటకు నిర్ణయించబడటం వల్ల హైస్కూలు, మల్టీపర్పస్ స్కూల్, హైయ్యర్ సెకండరీస్కూళ్ళు బోధనా ప్రణాళికను సమన్వయము చేయటంలో రేగిన వివాదం అదృష్ట వశాత్తూ ఎవరికీ కష్టం కలుగకుండానే పరిష్కారం అయింది.

పై విద్యాలయాలకు ఆంధ్రలోనూ తెలంగాణాలోనూ వేరు వేరు బోధనా ప్రణాళికల ననుసరించి విద్యనభ్యసిస్తున్నది. వీటి సమన్వయానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచిన విద్యా సలహా సంఘం చేసిన ప్రతిపాదనపై తెలంగాణా ప్రాంతంలో దుమారం రేగింది.

కొఠారీ కమిషన్ నూతన విద్యా విధానాన్ని రూపొందించుటకు కృషి చేస్తున్నది కనుక సలహా సంఘం ప్రతిపాదించిన బోధనా ప్రణాళికను వాయిదా వేయటం ఉచితమని సూచించింది.

రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానం ద్వారా కొన్ని మార్పులను ప్రవేశపెట్ట బోతున్నది. దీని ప్రకారం ప్రాథమిక విద్య ఏడు సంవత్సరాలు; హైస్కూలు విద్య మూడు సంవత్సరాలు; హైయ్యర్ సెకండరీ విద్య రెండు సంవత్సరాలు ఉంటుంది. కేంద్ర విద్యాకమిషన్ (కొఠారీ కమిషన్) ప్రతిపాదించే సూచనల ప్రకారం ఈ నూతన విద్యా వ్యవస్థకు బోధనా ప్రణాళికలు తయారు చేయబడుతాయి. కొఠారీ కమిషన్ రిపోర్టు త్వరలో వెలువడుతుందని ఆశించబడుతున్నది.

అక్టోబరు 24న సమితి దినోత్సవాలు

న్యూఢిల్లీ అక్టోబరు 19

యునైటెడు నేషన్సు దినోత్సవ సందర్భంగా అక్టోబరు 24వ న్యూఢిల్లీలోనూ రాష్ట్రీ రాజధాని నగరాలలోనూ ముఖ్యమైన ప్రభుత్వ భవనాల మీద జాతీయ పతాకంతో బాటు యునైటెడు నేషన్స్ పతాకాన్ని కూడా ఎగురవేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

అయితే పార్లమెంటు భవనం మీద రాష్ట్ర శాసన సభలు రాష్ట్ర శాసన మండలుల భవనాలమీద యునైటెడు నేషన్స్ పతాకాన్ని ఎగురవేయరాదు.

నేడు, రేపు

ఉ॥ 11-00 గం॥ ప్రత్యేక ఆట

భలే రాముడు

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, గిరిజ, రేలంగి, సి. ఎస్. ఆర్.

ఆషా టాకీస్

కాలిబండ, హైదరాబాద్

తగ్గింపు రేట్లు.

10 వ సంయుక్త వారం

గోకుల్ ఆర్టు థియేటర్స్:

విశాల హృదయాలు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, నాగయ్య.

నిర్మాత: డి. కృష్ణమూర్తి

దర్శకత్వం: బి. ఎస్. నారాయణ

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-15

-ఈస్టిండియా రిలీజ్

2లివ వారం

జి. పి. సిప్పి ఫిల్మ్స్:

మేరెసనమ్

(ఈస్టుమన్‌కలర్)

దర్శకుడు: అమర్ కుమార్

సంగీతం: ఓ. పి. నయ్యర్

తా॥ ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్, రాజేంద్రనాథ్, ధుమల్.

లిబర్టీ- బషీర్‌బాగ్, హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి:

అంతస్తులు

అమర్ టాకీస్

చిక్కలగూడ

ఆటలు: 6-00, 9-30

ఈ రోజు ఉ॥ 11-30 గం.

ప్రత్యేక ఆట:

దక్షయజ్ఞము

తా॥ ఎన్. టి. రామారావు, దేవిక, రంగారావు.

కమల్ - హైదరాబాద్

నేడే చూడండి!

కమల్: హైదరాబాద్. రాజేశ్వరి: సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-15

మరియు శ్రీనివాస్ -వరంగల్

నేడే చూడండి!

మనుషులు మమతలు

కమల్: హైదరాబాద్

రాజేశ్వరి: సికింద్రాబాద్

మ్యాట్నీ : 2-00, 6-30, 9-00

2 రోజులు మాత్రమే!

నటరాజ్ : 2-30, 6-00, 9-30

మరియు రామా-వరంగల్

తెలివ వారం

సి. ఐ. డి

తైర్యకం-నాలుక్క

నిర్మాతలు: నాగిరెడ్డి, చక్రపాణి

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, జమున, గుమ్మడి, రమణారెడ్డి, హేమలత మిక్కిలినేని, మీనాకుమారి.

సాగర్

హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్యారడైజ్

సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30

మార్కండేయ వరంగల్ — రమేష్ నిజామాబాద్

నాగేశ్వర్ -కొత్తగూడెం

—విజయ రిలీజ్

9 వ సంయుక్త వారం

బి. ఆర్. ఫిల్మ్స్ మహోజ్వల చిత్రం

వక్త్

ఖనంత్ హైదరాబాద్ — ఆషా కాలిబండ, హైదరాబాద్

అజంతా- సికింద్రాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-45.

మరియు

లిబర్టీ బాంబే — సింధ్ లాతూర్

నేటి రాత్రి

రాజశ్రీ ప్రొడక్షన్స్:

శభాష్ రాముడు

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, దేవిక, ఆర్. నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ.

దర్శకత్వం: సి. ఎస్. రావు — సంగీతం: ఘంటసాల

మనోహర్

సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

2లివ వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్: వీరాభిమన్యు

తా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, శాంతన.

ప్రభాత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

నేడే చూడండి: నేడే చూడండి

రాజలక్ష్మి ప్రొడక్షన్స్: బందిపోటు

నిర్మాత: మందర్ లాల్ సహకారముతో

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రమణారెడ్డి, గుమ్మడి, రాజనాల, రేలంగి, గిరిజ, ఇ. వి. సరోజ.

తాజ్‌మహల్ -మల్లేపల్లి, హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30

ఎగ్జిబిటర్: ఎం. వెంకటేశ్వరప్రసాద్

ప్రకటన

నం. 284/ఎం.తె/65 తేది 21-9-65

అనగామ పట్టణ మునిసిపల్ ఫీరియాలో ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ అక్టు 1965 టాక్సేషన్ రూలు 17 ననుసరించి యీ దిగువ ఉదాహరింపబడిన షెడ్యూలు ప్రకారం 1-4-1965 నుండి వృత్తి పన్ను విధించి వసూలుచేయగలందులకు మునిసిపల్ కౌన్సిల్ తేది 31-8-1965 దినమున తీర్మానించినది.

తరగతి మరియు సంవత్సర ఆదాయము				సంవత్సరమునకు నిర్ణయించిన ట్యాక్సు
1. రూ. లు 30000/-				రూ. లు 250/-
2. రూ. 26000/- కంటె హెచ్చుకాని రూ. 30000 కంటె హెచ్చుగాకుండ				రూ. 220/- ప్రతి సంవత్సరమునకు
3. రూ. 24000/- కంటె హెచ్చుకాని రూ. 26000/- కంటె హెచ్చుగాకుండా ఆదాయము కలవారికి				రూ. 200/- ప్రతి సంవత్సరము
4. రూ. 22000/-	,,	రూ. 24000/-	,,	రూ. 170/-
5. 20000/-	,,	22000/-	,,	160/-
6. 18000/-	,,	20000/-	,,	150/-
7. 16000/-	,,	18000/-	,,	140/-
8. 14000/-	,,	16000/-	,,	130/-
9. 12000/-	,,	14000/-	,,	100/-
10. 9600/-	,,	12000/-	,,	70/-
11. 7200/-	,,	9600/-	,,	50/-
12. 6000/-	,,	7200/-	,,	30/-
13. 3600/-	,,	6000/-	,,	16/-
14. 2400/-	,,	3600/-	,,	8/-
15. 1200/-	,,	2400/-	,,	4/-

పైన నిర్ణయించబడిన వృత్తి పన్ను గురించి ఎవ్వరికైన అభ్యంతరము లున్నచో ఒక మామూలు గడువులోగా మున్సిపల్ సెక్రెటరీగారికి అందజేయ వలయును. తదుపరి ఏ విధమైన అభ్యంతరములు విచారించబడవు.

కార్యదర్శి
మున్సిపాలిటీ, అనగామ

గ్రామ పంచాయతి కార్యాలయం
కామారెడ్డి.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా గ్రామపంచాయతి రసీదు పుస్తకములోనుంచి రసీదు నెం. 64400 గలది పోయినది. కావున అట్టి రసీదు నిరుపయోగమైనదిగా భావించగలరు.

సి. జనార్దన్ రావు
కార్యనిర్వాహణాధికారి
గ్రామపంచాయతి కామారెడ్డి.

ఆంధ్ర ప్రభుత్వము టెండర్ నోటీస్

దిగువ కట్టడపు పనులుచేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాద్ ప్రధాన కార్యాస్థానంలోగల మెడక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజినీర్ గారిచే స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును.

పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంటు కాండు ప్రాయు సమయమున చెల్లించవలసిన సెక్యూరిటి ధరావతు	పనిపూర్తి చేయు కాలము	టెండర్ పత్రములధరఅమ్మకపు పన్నుతో సహా	టెండరు స్వీకరించే తేది	టెండర్లు అమ్మకపు తేది	టెండరు పత్రములకై దరఖాస్తులు స్వీకరింపబడు ఆఖరు తేది
1	2	3	4	5	6	7	8	9
1. నిర్మాణము:- బిజినపల్లి - భూతీ పూర్ రోడ్ మీడియం మైనరీ పనుల నిర్మాణము మహబూబ్ నగర్ జిల్లా ఈ క్రింది గ్రామములలో Ch: 73.72, 140.90, 147.70, 493.00, 554.00, 688.00, 802.00, 828.00.	L. S.	రు. 12 850/-	7½% బిల్లులో నుండి డిపాజిట్ తగ్గించు కోబడును	12 నెలలు	రు. 16.82	15-11-65	8-11-65 నుండి 12-11-65	11-11-65

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకము పన్నుతో సహా రొక్కంగా చెల్లించి పై ప్రకటించిన తేదీలో ఆఫీసు పనిచేయు సమయము ఉదయము 10-30 గంటల నుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

నోట్: టెండర్ ఖరీదు ఏదైనా ప్రెజరీలోగాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలో దిగువ పద్దుకు అమరిన టెండర్ దరఖాస్తుతో జతపరచవలయును.

'U' Remittances - cash remittances & III other remittances. Items adjustable by P. W. D. office-c-in favour of the Executive Engineer R & B Mahboobnagar.

సం. సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. మెడక్ సర్కిల్ హెడ్ క్వార్టర్సు హైదరాబాద్

కరీంనగర్ సమితిలో కంపోస్టు ఎరువు ఉద్యమం

కరీంనగర్, అక్టోబరు 19

కరీంనగర్ జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. లక్ష్మీరావు ఈనెల 16వ తేదీ కరీంనగర్ పంచాయతికి సంబంధించిన వాగనూర్ గ్రామంలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ కరీంనగర్ పంచాయత్ సమితిలో కంపోస్టు ఎరువు తయారీ ప్రచారం ప్రారంభించేందుకు సమితి అధ్యక్షుని ప్రశంసించారు. ఈ నెలాఖరులోపుగా 4000 కంపోస్టు ఎరువు గుంటలను త్రవ్వి ఎరువు తయారు చేయుటకు కార్యక్రమము ప్రారంభించాలి. ఈ ఎరువు వెంటనే రైతులకు పచ్చిఆకు ఎరువు కూడా తయారుచేయు విధానము నేర్చాలని ఇది అధికపంటకు తోడ్పడునని శ్రీ లక్ష్మీరావు సూచించారు. గ్రామీణవ్యవస్థ పునరుద్ధరించాలని మనము అన్ని విధములా పాటుపడి అభివృద్ధి పథకములలో చెల్లించుటకు ప్రభుత్వ నిధులలో నిల్వచేయాలని కూడా ఆయన ఉద్బోధించారు.

సర్పంచ్ శ్రీ పాపయ్య వందన సమర్పణచేశారు.

అక్టోబరు అంత్యంలోపుగా కరీంనగర్ పంచాయతీకు సంబంధించిన లింగపూర్, గంగిపల్లి, నుస్తులాపూర్ యాప్‌నాడా, గన్నేరువరం గ్రామాలలో క్రమముగా 100, 150, 100, 100, 150 కంపోస్టు ఎరువు గుంటలు త్రవ్వి ఎరువు తయారు చేయ సిద్ధమయ్యారు.

కరీంనగర్ పంచాయత్‌సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ సి.నరసింగరావు సమితిసిబ్బంది ఒక దినం జీతం రు.185.50 రూపాయలను జాతీయ రక్షణనిధికి విరాళముగా ఇచ్చినట్లు వెల్లడించారు.

జిల్లా వ్యవసాయ సంఘం కార్యనిర్వాహకవర్గంవారు సంఘాధ్యక్షుడు శ్రీ యం. మాధవరెడ్డి అధ్యక్షతన ఈనెల 12వ తేదీ సమావేశమై ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా జిల్లాలోని వ్యవసాయపట్టభద్రులందరూ రాబోవు పంటకాలంలో అధికోత్పత్తికై శాయశక్తులా కృషిచెయ్యాలని ఒక తీర్మానము కావించారు.

సంఘం తరపున జాతీయరక్షణనిధికి 101 రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రికి వారు అందజేశారు.

23-10-65 ఉ॥ 10-00 గం. ప్రారంభం

మేయర్ శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి ప్రారంభోత్సవం జరిపెదరు.

పూర్తి ఏర్ కండిషన్‌తో వినోదవంతంగా అలంకరించబడినది

ఉమర్ ఖయ్యామ్

హోటల్ & రెస్టారెంట్

ఖైరతాబాద్-హైద్రాబాద్ ఫోన్: 63801

(రుచికరమైన మొగలాయ్, ఇండియన్ అండ్ ఇంగ్లీష్ డిషెస్)

లాడ్జింగ్ అండ్ బోర్డింగ్‌తోసహా

ప్రతిగదిలోను, టెలిఫోను, బాత్‌రూమ్ సౌకర్యములు గలవు

ప్రముఖ సినీతార "మాలిక" కూడా యీ ఉత్సవాన్ని తిలకించెదరు.

4వ వారం నడుస్తున్నది

ప్రభాత్ సర్కస్

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్-హైదరాబాద్

ప్రతిరోజు 2 ఆటలు: 6-30, 10-00 గం॥

శని, ఆదివారం సా॥ 3-00 గం. మ్యాట్నీ.

అడ్వాన్సు బుకింగ్: ఉ॥ 8-00 నుండి సా॥ 1-00 గం. వరకు కలదు. ఫోన్: 46012

దీపావళి పండుగకు అత్యుత్తమ వినోదాత్మకమైన ప్రదర్శనలు గలవు. మీరు మీ కుటుంబములతోచూచి ఆనందించండి

ప్రతిరోజు రాత్రి 8-00 లకు 50 మైళ్ళదూరము వెళ్ళగలిగే రెండు సర్చ్‌లైట్స్ ప్రభాత్‌సర్కస్‌వని గమనించండి.

No. 285/MJ/65 తేది: 21-9-1965

అనగామ పట్టణ మున్సిపల్ పరియాలో సెక్షన్ 118 మరియు 119 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ అక్టు 1965 టాక్సేషన్‌రూలు (21) ననుసరి చి బండ్లు ఇతర వాహనములు మరియు జంతువులపై ఈ దిగువ ఉదహరింపబడిన షెడ్యూలు ప్రకారం 1-4-1966 నుండి పన్నులువిధించి వసూలుచేయగలందు కు మున్సిపల్ కౌన్సిల్ 31-8-1965 దినమున తీర్మానించినది.

బండ్లు మరియు ఇతర వాహనములు	సంవత్సరమునకు నిర్ణయింపబడిన ట్యాక్సు
1. బాగులు చక్రములబండి స్ప్రింగుల యుక్తము ఒకటి మరియు ఒకటికంటె హెచ్చు జంతువులతో లాగునటువంటిది.	.... రూ. 20/-
2. రెండు చక్రముల బండి స్ప్రింగుల యుక్తము ఒకటి మరియు ఒకటికంటె హెచ్చు జంతువులతో లాగునది.	.... రూ. 10/-
3. ప్రతి సైకిల్ రిక్షా	.... రూ. 10/-
4. ప్రతి టైటిల్ మరియు స్ప్రింకిల్	.... రూ. 8/-
5. ఇతర స్ప్రింగులు గల వాహనములు (పిల్లలకొరకు ఉపయోగించునవి గాక	.... రూ. 4/-

సెక్షన్ 118 ఆంధ్రప్రదేశ్ అక్టు 1965 ప్రకారము జంతువులపై విధింపబడిన ట్యాక్సు

1. ప్రతి పనుగకు సంవత్సరము ఒక్కంటికి	... రూ. 12/-
2. ప్రతి ఒంటెకు ,, ,,	.... రూ. 6/-
3. ప్రతి గాడిదకు ,, ,,	.... నియమింపలేదు
4. ప్రతి పందికి ,, ,,	.... నియమింపలేదు
5. ప్రతి మేకకు ,, ,,	.... రూ. 0-50 న.
6. ప్రతి కుక్కకు ,, ,,	.... రూ. 0-50 న.

పైన సూచించిన బండ్లు వాహనములు మరియు జంతువులపై నిర్ణయింపబడిన ట్యాక్సు గురించి ఎవ్వరికైన ఏవిధమైన అభ్యంతరము ఉన్నయెడల ఒక మాసము గడువులోగా మున్సిపల్ సెక్రటరీగారికి అందజేయవలయును. అభ్యంతరముల గూర్చి నిర్ణయించిన తేది తదుపరి ఏవిధమైన అభ్యంతరములు విచారించబడవు.

కార్యదర్శి

మున్సిపాలిటి, అనగామ.

న్యూఢిల్లీ పూసాలోని భారత వ్యవసాయ పరిశోధనాలయంలో హడావిడిగా ఉన్న చిత్రాల పరీక్షశాలఇది

ఆసియాలో ప్రశాంత విప్లవానికి సిహనౌక్ సప్తసూత్ర ప్రణాళిక

ఆసియా దేశాల సమాఖ్యను నిర్మించాలనిసూచన

పోంపే, అక్టోబరు 19

స్వయంసంవాహకాన్నుండి ఆసియాను కాపాడటానికి, ఈ ఖండపు దేశాల మధ్య ఉన్న సంబంధాలలో ప్రశాంత విప్లవ పరిణామం రావాలని కంబోడియా రాజు నరోదమ్ సిహనౌక్ సూచించారు. ఇందుకువీరు సప్తసూత్ర ప్రణాళికను సూచించారు. దానిలోని ముఖ్యాంశాలివి:

1. ఆసియాలోని ఏ దేశమయినా సామ్రాజ్యవాద దేశాల వలసగా వుండకూడదు; సామ్రాజ్య వాదుల స్థావరాలు ఏ దేశములోనూ లేకుండా చేయాలి. ఈ దేశాలలో ఏదీ తోటి దేశాని, అది బలహీనమైనదే అయినా, మిగతా ప్రయత్నించకూడదు.

2. శాంతియుతమైన దేశాలను చిన్న, పెద్ద అని పరిగణించక, అన్నిటినిసమానముగానే పరిగణించాలి; ఒకరివ్యవహారాలతో మరొకరు జోక్యంకలిగించుకోకూడదు

3. సరిహద్దుల నిర్ణయానికి వివాదపడి పోరాటానికి దిగకూడదు.

4. ఆసియా దేశాలన్నీ తరచూ సమావేశాలుజరుపుతూ, తమతగవులమధ్య కుటుంబ కలహంవలె సామరస్యంగా పరిష్కరించుకోవాలి.

5. ఆసియాదేశాల సమాఖ్య ఒకటి ఏర్పరచాలి; విదేశీ ప్రభుత్వ పోషణం కింద ఉన్న దేశాలకు తప్ప, మిగిలిన దేశాలకు దాని లో సభ్యత్వము ఇవ్వాలి.

6. ఏ కారణం చేతనైనా, రెండు దేశాలమధ్య జయలుదేరిన వివాదాన్ని సమాఖ్య తీర్చలేకపోతే, దానిని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించాలి.

7. ఆసియా దేశాల సమాఖ్య అధీనంలో కొంత సైన్యాన్ని ఉంచాలి; ఆసియాలోని ఏ రెండు దేశాల మధ్య సైనిక యుద్ధం రగిలే ప్రమాదం ఉందని తెలియగానే, సమాఖ్య తన సైనిక బలగాన్ని వినియోగించి, యుద్ధప్రమాదాన్ని వారించాలి.

మెకాన్సిన్ మెకంజీ కంపెనీ స్నేహవిరుద్ధ చర్య

బొంబాయి కార్మికులందరి నిరసన ప్రదర్శనలు

బొంబాయి, అక్టో 19

అసలే పాకిస్తాన్ తన రేవులకు వచ్చిన నౌకల్లోని భారతీయ వస్తు సామగ్రుల్ని దింపివేసుకొని స్వాధీనం చేసుకుంటున్న పరిస్థితులలో బొంబాయి రేవుకువచ్చి భారతీయ సామగ్రిని దింపకుండా రహస్యంగా కరాచీ రేవుకు జారుకోడానికి "స్టీల్ వెండార్" అను తమ నౌకకు అవకాశం ఇచ్చి భారత వ్యతిరేకతను బహిరంగముగా చాటినందుకు ఈవేళ మెకాన్సిన్ మెకంజీ అండ్ కంపెనీ ముందు బొంబాయి కార్మికులు నిరసన ప్రదర్శనలు జరిపారు. ఈప్రదర్శనలలో పోర్టు-డాక్ కార్మికులు, పీ ఫేరర్లు, రవాణా కార్మికులు, ఇతర పారిశ్రామిక సంస్థల కార్మికులు, వస్త్రాల మిల్లుల కార్మికులు పాల్గొన్నారు.

ఆలిండియా రేవు కార్మికుల ఫెడరేషన్ వారు ఇటువంటి స్నేహ వంతిలేక చర్యకు పాల్పడినందుకు గత శని వారానికే కంపెనీనుండి సంజాయిషీ కోరారు. కాని కంపెనీవారు సంజాయిషీ ఇవ్వలేదు

మెకాన్సిన్ మెకంజీ కంపెనీ ఇదే విధంగా ప్రవర్తించేట్లయితే ఈకంపెనీని తమకు మూసివేయించాలనీ ఈ కంపెనీ నిర్వహిస్తున్న నౌకల్ని బాయికాట్ చేయాలనీ కార్మికులు డిమాండు చేయగలరని డాక్ వర్కర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కులకర్ణి వర్కర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రకటించారు.

గుడిబండ గ్రామంలో పంచాయత్‌ఘర్ కంకు స్థాపనోత్సవం

నల్గొండ అక్టోబరు 19

నల్గొండజిల్లా కలెక్టరు శ్రీ వైవారాయణమూర్తి బోడాడు సమితికి చెందిన గుడిబండ గ్రామమువద్ద 10,000 రూపాయలు వెచ్చించి నిర్మించదలచిన పంచాయత్ ఘర్‌కు ఈనెల 16 తేదీ శంకుస్థాపన చేశారు.

రాజ్యసభ సభ్యురాలు మహిళలబాలల రాష్ట్ర విద్యాసంస్థ చైర్మన్ శ్రీమతి జి. అమ్మన్న రాజా గ్రామములోని జనాభాలో 10 శాతము పాఠశాలకు హాజరౌతున్నదుకు హరం వెల్లడించారు.

యు.యల్ ఎ శ్రీ ఎ.వాసుదేవరావు ప్రస్తుత విషమపరిస్థితి దృష్ట్యా మనము అన్నివిధాలా స్వయం సమృద్ధిని సమకూర్చుకోవాలని కోరారు. ప్రభుత్వం తలపెట్టిన క్రొత్త శిస్తు వసూలు విధానమును రేషనింగువిధానమును ఆయన బలపరిచారు. సర్పంచ్ శ్రీ కె. రాఘవరెడ్డి వందన సమర్పణ చేశారు.

నల్గొండ జిల్లాకలెక్టరు శ్రీ.వైవారాయణమూర్తి శాంతినగర్ బోడాడు గుడిబండ గ్రామముల అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ప్రజలు విరివిగా సైన్యములో చేరి త్యాగములు చేయడము దేశభక్తి గాని స్వార్థంతో అహారపదార్థాలను అందరికి అందజేయక తాను నిల్వజేసి తొనడము ఎన్నటికీ దేశభక్తి కానేరదని ఆయన ఈ సందర్భంగా గ్రామస్తులకు వివరించారు.

కలెక్టరు వెంట జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ జి.వి. రెడ్డయ్య ఇంకా ఇతర జిల్లాఅధికారులు ఉన్నారు. వీరు పాఠశాలల్ని ప్రభుత్వ సహాయము పొందు విద్యార్థి వసతిగృహాలను సందర్శించారు.

గ్రామీణ కంపోస్టు ఎరువు గుంటలను పేద్యపు నీటి కుపకరించు భావులను మంచినీటి భావులను మహిళా మండలాలు యువజన క్లబ్బులను కూడా కలెక్టరు ఈ పర్యటనలో సందర్శించారు.

మహిళా మండలులవారు ఉపాధ్యాయులు విద్యార్థులు 817-47 రూపాయలు జాతీయనిధికి విరాళముగా ఆయనకు అందజేశారు.

టాక్సీ డ్రైవర్లకు రోడ్ రవాణాఅధార్టీ హెచ్చరిక

హైదరాబాదు, అక్టోబరు 19

సాధారణ ప్రజానీకం సౌకర్యార్థం సమీప ప్రదేశములకు టాక్సీని నడిపించుటకు నిరాకరించు టాక్సీడ్రైవర్లను హెచ్చరిస్తున్నామని రోడ్‌రవాణా అధికారులు వెల్లడించారు. ఈ విషయంగా ఫిర్యాదు చేయదలచినవారు జారీఖు కాలము స్థలము టాక్సీనంబరు గుర్తించి రోడ్‌రవాణా అధార్టీ కార్యదర్శి శ్రీ జి.వి. రెడ్డికి వ్రాతమూలంగా పంపుకోవచ్చు.

రిజిస్ట్రేషన్ ఖర్చులు పన్నులు కచ్చితంగా చెయబడ్డాయని వీటివిషయంలో నిబంధనలు చాలకట్టుదిట్టం చేశారు పన్నులు సకాలంలో చెల్లించని వారు పన్ను మొత్తమును కట్టడమే కాక జరిమానాగా పన్నుకు రెండింతలు నిట్టాలని నిబంధనలు చేశారని పన్నులు బకాయిలతో కూడా జారీచేయకుండా కట్టువారికి ఈ జరిమానాలు మినహాయింపు చేస్తారని తెలుపబడుతున్నది.

రోడ్ రవాణా అధార్టీ కార్యాలయం త్వరలో మరియొక అనుకూల భవనమునకు మార్చబడు తుందని కూడా తెలుస్తున్నది.

వివిధభారతి పరిచయం

(ఆకాశవాణి వివిధభారతి కార్యక్రమం అక్టోబరు 23వ తేదీన సప్తమ వార్షికోత్సవాన్ని జరుపుకున్నది. — సం॥)

రోజంతా ఆఫీసులలోనూ, ఫ్యాక్టరీలలోనూ ఇతర కార్యస్థానాలతోనూ కష్టపడి పనిచేసి అలిసి ఇంటికి చేరిన వారికి ఆ శ్రమను మరిచిపోవడం కోసం ఏదో ఒక వినోద కాలక్షేపం సహజంగా అవసరమవుతుంది. అందువల్లనే తమ రోజు పని ముగించిన తరువాత సముద్రపు ఒడ్డుకో, ఫలహారశాలకో, సినిమాకోవెళ్ళి ఆనందంగా కాలం గడుపుతారు, వారికి ఆ క్షణంలో కావలసింది ఏదో ఒక వినోద కాలక్షేపం. వినోదం, ఆనందం కలిగించే సంగీత కార్యక్రమాలను వారికి అందజేసి జీవిత సుఖ సంతోషాలను కలిగించడం ద్వారా వివిధ భారతి ఈ లోటును తీరుస్తున్నది ఆకాశవాణి 8 ఏళ్ళ క్రితం ప్రారంభించిన ఈ వివిధ భారతి కార్యక్రమాలు సామాన్య శ్రోతలకు వీనులకు విందు ఒనరించే వినోద కాలక్షేపాన్ని ఇస్తున్నాయి. దర్జీషాపునకు వెళ్ళినా ఏ చాకలి షాపునకు వెళ్ళినా అక్కడి పని వారు వివిధ భారతి కార్యక్రమాలు వింటూ తమ పని చేసుకుపోతూ వుంటారు.

శ్రోతలకు సంగీత కాలక్షేపాన్ని సమకూర్చడమే వివిధ భారతి కార్యక్రమ ప్రధాన లక్ష్యం. సంగీతంలో ప్రవేశం ఉన్న వారికి, లేని వారికి ఆసేతు హిమాచల పర్యంతంగల సంగీత ప్రియులకు వివిధ రకాల గానామృతాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందిస్తున్నారు. భక్తి సంగీతం, లలిత సంగీతం, ఫిల్మ్ సంగీతం, వాద్య సంగీతం, జానపద సంగీతం బాలలకు సంగీత నాటకాలూ, దేశభక్తి గేయాలూ, లలిత శాస్త్రీయ సంగీతం. పాఠశాలపు నాటకాలలోని పాటలూ, పద్యాలూ మొదలయిన బహువిధ సంగీత కార్యక్రమాలను వివిధ భారతి అందిస్తోంది.

మానవుడి దైనందిన జీవితంలో నాలుగు దశలున్నాయి. వివిధ భారతి కార్యక్రమాలు కూడా ఆ దశల కనుగుణంగా నాలుగు భాగాల క్రింద విభజించబడ్డాయి. ప్రాతఃకాలంలో జ్ఞానజ్యోతులు వరించి దైవ సంకీర్తనం చేయడంతో మానవుడి దైనందిన జీవితంలో ప్రథమ దశ ప్రారంభమౌతుంది. ఇది మన సంప్రదాయం. వివిధ భారతి ప్రచారం చేస్తున్న "వందనా వార్" కార్యక్రమం భక్తి సంగీతంతో నిండి వుంటుంది. తరువాత "ఝుంకార్" కార్యక్రమంలో వాద్య సంగీతం వుంటుంది.

అప్పటికి ఉదయం 7-45 ని. అవుతుంది. మానవుడి అనుదిన జీవితం అప్పుడే ప్రారంభమౌతుంది జీవిత లక్ష్యాన్ని వృత్తి లక్ష్యాన్ని వివరించే ఉదయగాన్ కార్యక్రమం మనకు వెంటనే వినిపిస్తుంది. ఇతలో కేంద్రయ ఫలహారవేళ అయింది. ఒకచెంప ఫలహారంచేస్తూ వుండే ప్రాంతీయ జానపద సంగీతము వినవచ్చుతుంది. ఇదే వివిధ భారతి ప్రసారం చేసే మంజూష కార్యక్రమం. పురుషులంతా పరుగుపరుగున పనులలోకి వెళ్తారు. గృహిణులు వంటపని ప్రారంభిస్తారు. వంటింటి అలసట మరిచిపోవటానికి "రాగ్‌తరంగ్" "రసవంతి" పాటల కార్యక్రమాలు ప్రసారమౌతాయి.

ఆదివారంనాడు ఇతర సెలవు దినాలలోనూ కుటుంబంలోనివారందరూ ఇంటిపట్టునేవుండి కాలక్షేపం చేయడానికి వివిధ భారతి "అప్నా ఘర్" కార్యక్రమం ప్రసారమవుతుంది. ఈపై కార్యక్రమాలన్నిటిలోనూ వినోదమే ప్రధానముగా వుంటుంది. విజ్ఞానదాయకమైన ఛాయలు ఉండనూ వచ్చు, ప్రహసనాలూ, నాటికలూ, గోష్ఠులూ, సంగీతాలూ, కావ్యపఠనాలూ, జానపదగాథలూ, పాఠశాలపు రంగస్థల నాటకాలూ ఇవన్నీ సులభ గ్రాహ్యమైన పద్ధతిలో ఈ కార్యక్రమాలలో వుంటాయి. వీటితోడు పిల్మ్ కళాకారులూ, రచయితలూ, కవులతో జరిపిన ఇంటర్వ్యూలు కూడా ప్రసారమౌతాయి.

వారంవిడిచి వారం ప్రతి ఆదివారమునా ఒక గంటసేపునంతిష్ట శబ్దచిత్రాన్ని ప్రసారం చేస్తారు.

మన సరిహద్దులను సంరక్షిస్తున్న మన సైనికుల కోసము జయమాల అనే ప్రత్యేక కార్యక్రమం ప్రతిరోజూ 5 న్నర గంటల సేపు ఢిల్లీ, బొంబాయి, మద్రాసు కేంద్రాల నుంచి ప్రసారమవుతున్నది. అందులో కూడా సంగీతము, ఆసక్తిదాయకమైన కథలూ, గాథలూ వుంటాయి. ప్రజారంజకులయిన పిల్మ్ నటులు అప్పుడప్పుడు ఈ జయమాలా కార్యక్రమాన్ని సమర్పిస్తూ వుంటారు.

సామూహిక వినోద కార్యక్రమాన్ని అందించడంతోబాటు వివిధ భారతీయ సాంస్కృతిక దర్శినిగా కూడా వినియోగమవుతున్నది. ప్రాంతీయ జానపద సంగీతమయమైన చౌపాల్ కార్యక్రమము కడు ఆకర్షణీయమైనది. అస్సామీ, కాశ్మీరీ, బెంగాలీ, రాజపుటాని మొదలైన వివిధ ప్రాంతాల జానపద సంగీతాలను ఈ కార్యక్రమం ద్వారా వినవచ్చును దీనికితోడు ప్రతిరోజూ రెండు గంటల 15నిమిషాలపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం పాటలు, అంజలి, గీతమాలిక, మధురగీతం కార్యక్రమాలలో మధ్యాహ్నం 2-45 నుంచి సాయంత్రము 5-30 వరకూ ప్రసారము చేస్తున్నారు.

ఆకాశవాణి వివిధ ప్రాంతీయ కేంద్రాల నుంచి ఎన్నిక చేసిన ముందుగానే రికార్డు చేసిన రూపకాలను ఈ కార్యక్రమాలలో ఉపయోగిస్తారు. 28 కేంద్రాల నుంచి ఈ కార్యక్రమాలు ప్రసారమవుతాయి.

వివిధ భారతి కార్యక్రమాలు సమగ్రమైనవి, జాతీయ దృక్పథం కలిగివున్నవి. అయినందున ఒక్క భారతదేశంలోనే కాక ఇరుగు దేశాలలో సయితం వేలాది శ్రోతలను ఈ కార్యక్రమాలు విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఆదివారము రోజున 7 గంటలసేపూ, మిగిలిన రోజులలో అయిదు గంటలసేపూ మొదట్లో ఈ కార్యక్రమాలను ప్రసారంచేసేవారు. ఇప్పుడు ప్రసార కాలము 12 గంటలకు పెరిగింది. శ్రోతలవద్దనుంచి 22 లక్షల ఉత్తరాలు వచ్చాయి.

రాకపోకలు

హోంశాఖామంత్రి పర్యటన

హోంశాఖా మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్, అక్టోబరు 20న హైదరాబాదునుంచి విమానములో రైలుదోవ విశాఖపట్నం వెళ్తారు. అక్టోబరు 22వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

.....

శ్రీనగర్‌లోకర్ఫ్యూ

శ్రీనగర్, అక్టోబర్ 19

శ్రీనగర్‌లో ఆగస్టు 15న విధించబడిన కర్ఫ్యూ మరోపక్షంరోజుల వరకు పొడిగింపబడింది. పాకిస్తాన్ చొరబాటుదారులు శ్రీనగర్‌లో ప్రవేశించకుండా చేయడానికి ఈకర్ఫ్యూ అమలు అవసరమైంది.

22-10-65 (శుక్ర) మ॥ 12-30కు విడుదల

అత్యద్భుత ప్రణయసన్నివేశాలతో నిండిన అసమానమైన చిత్రం

ఫిల్మ్‌లయాన్:

"ఆవో ప్యార్ కరేం"

(ఈస్ట్‌మన్‌కలర్‌లో స్పెయిన్, ఫ్రాన్స్, అండ్ యూరపుదేశములలో చిత్రీకరింపబడిన ఉత్తమ చిత్రం)

కా॥ జాయ్‌ముఖర్జీ, సైరాబాను, శ్యామ్‌ఛటర్జీ, రాజేంద్రనాథ్, మాధవి, మార్టిన్, నూతన నటులు సంజయ్, బిక్ మోహన్, మన్మోహన్‌నాథ్, జయంత్ షా.

దర్శకత్వం: ఆర్. కె. నయ్యర్ | సంగీతం: ఉషాఖన్న | పాటలు: రాజేంద్రకిషన్

జమ్‌ఖుద్ హైదరాబాద్ | మినర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30. 3-30. 6-30 9-30.

—దరలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

22-10-65 సా॥ 2-30 కు గొప్ప విడుదల

కె. వి. సి. అండ్ కంపెనీ సమర్పించు:

వీర మార్తాండ

(తెలుగు)

కా॥ ఎం. జి. రామచంద్రన్, సరోజిని, రాగిణి, ఆ. వి. సరోజ శ్రీరంజని (జూనియర్), ఋష్యేంద్రమణి, వీరప్ప, తంగవేలు అండ్ స్టంట్ సోము.

నిర్మాత: కె. వి. చెల్లప్ప అయ్యర్ | సంగీతం: ఎస్. రాజేశ్వర్ రావు అండ్ రత్నం

మాటలు పాటలు: శ్రీ శ్రీ

కమల్ - హైదరాబాద్ | నటరాజ్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30. 6-00. 9-30

—శ్రీ శ్రీనివాస ఫిల్మ్స్ రిలీజ్

నేటి రాత్రి | నేటి రాత్రి

శ్రీలయ ఫిల్మ్స్:

* వీలునామా *

కా॥ జగ్గయ్య, కృష్ణకుమారి, ప్రభాకరరెడ్డి, గీతాంజలి, పద్మనాభం, బాలయ్య.

నిర్మాతలు: ఎం. కె. రెడ్డి, టి. వి. రెడ్డి | దర్శకత్వం: కె. హేమాంబరధరరావు

సంగీతం: అశ్వద్ధామ | పాటలు: సి. నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజు.

అశోక్ హైదరాబాద్ | అంజలి సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 | ఆటలు: 3-30, 6-00, 9-30

మరియు లక్ష్మి - వరంగల్

—వాణి రిలీజ్

Edited printed and published by N. Narotham Reddy M. A. (Hon) at Golkonda Publications Ltd Golkondaprinting Press, Hyderabad A. P.